ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 28, మే 2024 16 పేజీలు

**ఖమ్మం బ్యూరో, మే 27, ప్రభాతవార్త :** వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రశాంతంగా జరిగింది. ఒకట్రెండు చిన్న ఘటనలు మినహా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగలేదు. సాయంత్రం 4గంటల వరకు ఖమ్మం జిల్లాలో 67.63శాతం పోలింగ్ నమోదు కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70.01శాతం ఓటింగ్ నమోదైంది. ఉద యం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైన తర్వాత క్రమంగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. సాయం త్రం 4గంటల వరకు పోలింగ్ కేంద్రాల దగ్గర క్యూలైన్లలో ఉన్న వారిని ఓటేసేందుకు అనుమతించారు. మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పలువురు దివ్యాంగులు కూడా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్

# ప్రశాంతం

**ఖమ్మం జిల్లాలో 67.63, కొత్తగూడెం జిల్లాలో 70.01శాతం పోలింగ్**









వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రశాంతంగా జరిగింది. ఒకట్రెండు చిన్న ఘటనలు మినహా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగలేదు. సాయంత్రం 4గంటల వరకు ఖమ్మంజిల్లాలో 67.63శాతం పోలింగ్ నమోదు కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70.01శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైన తర్వాత క్రమంగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది.సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కేంద్రాల దగ్గర క్యూలైన్లలో ఉన్న వారిని ఓటేసేందుకు అనుమతించారు.

మద్యపేజీలో...

## 492 కేజీల గంజాయి పట్టివేత

### రూ.1.23 కోట్ల విలువ

సినీ ఫక్కీలో పట్టుకున్న కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు



2 లో..

# వామ్మో.. హోటళ్లు!

భద్రాచలంలో హోటళ్లలో కల్తీ దందా

ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు

ఆహార పదార్థాల నాణ్యత బట్టబయలు

పురుగుల,ఫంగస్ ఐస్‌క్రీంలు విక్రయం

హానికరమైన రంగు రంగుల బిర్యానీ సైతం

అపశుభ్రత పరిసరాల్లో ఆహారం తయారీ

హోటల్ యజమానులపై అధికారుల ఆగ్రహం

మూడు హోటల్ యజమానులకు నోటీసులు

భారీగానే జరిమానా కూడా విధింపు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పుణ్యక్షేత్రంలోని హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. హోటల్స్‌లో విక్రయిస్తున్న ఆహార పదార్థాలను

2 లో..



# పోలింగ్ బాక్స్‌లకు భారీ భద్రత ఏర్పాటు






## ముగిసిన పోలింగ్ ప్రక్రియ

## పర్యవేక్షణ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:**

జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. ఎన్నికల్లో 67.63శాతం పోలింగ్ జరగగా, ఇందులో 34847 మంది పురుషులు, 21881 మంది మహిళలు, ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుల ద్వారా ఓటింగ్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసి, నూతన కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేసినట్లు ఆయన అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత జిల్లా ఎన్నికల అధికారి రోటరీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల, ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నయాబజార్ ప్రభుత్వ జూనియరన కళాశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, పోలింగ్ అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సుల సీలింగ్, రిసెప్షన్ కేంద్రానికి తరలింపు ప్రక్రియను పరిశీలించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుండి సీల్ చేయబడిన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల ఫారాలు పోలీస్ ఎస్కార్ట్‌తో సెక్టార్ అధికారి పర్యవేక్షణతో ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి చేరుకున్నాయి. రిసెప్షన్ కేంద్రానికి చేరుకున్న పోలింగ్ సామాగ్రిని, రిసెప్షన్ కేంద్ర సిబ్బంది సరిచూసుకొని, పోలీస్ ఎస్కార్ట్‌తో భద్రత నడుమ తెలంగాణ ఆర్టీసీ బస్సులలో నల్గొండలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు రవాణా చేయబడతాయని ఆయన అన్నారు. జూన్ 5న నల్గొండలో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టబడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 27 - ప్రభాతవార్త:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా పలు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరిశీ లించారు. రామచంద్ర హైస్కూల్, పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి స్కూల్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అక్కడ పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ జరుగుతోందని అన్నారు.



# రూ.1.23 కోట్ల విలువైన 492 కేజీల గంజాయి పట్టివేత



## - సినీ ఫక్కీలో పట్టుకున్న కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు

## - ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 27 - ప్రభాతవార్త:**

విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై పురుషోత్తం తన సిబ్బందితో కలిసి పాత డిపో రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా సుమారు మద్యాహ్నం 2 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు అశోక్ లేలాండ్ డీసీఎం వ్యాన్ ఎంహెచ్ 20 ఈఎల్ 5732లో క్యాబిన్ వెనుక భాగానికి సమాంతరంగా అనుమానం కలగకుండా ప్రత్యేకంగా మరొక అరను తయారు చేసి అందులో ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను అమర్చి రవాణా చేస్తుండగా వారిని పట్టుకోవడం జరిగింది. వ్యాన్‌లో నిషేదిత గంజాయిని గుర్తించిన అనంతరం బయటకు తీసి తూకం వేయగా 492 కేజీలు ఉన్నట్లు తేలింది. దీని విలువ సుమారుగా రూ.1,23,00,000 ఉంటుంది. జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి త్రీటౌన్ పోలీసులు ఇట్టి గంజాయిని పట్టుకోవడం జరిగిందని త్రీటౌన్ పోలీసులు ఈ గంజాయిని పట్టుకోవడం జరిగిందని త్రీటౌన్ సీఐ శివప్రసాద్ వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర జిల్లా అహ్మద్‌నగర్ జిల్లా నాగర్ మండల్ ఆలంగర్ ఏరియాకు చెందిన శుభమ్ శరత్ బండారి, అంజత్ అబ్దుల్‌షేక్‌లు ఏపీలోని సీలేరు వద్ద రాజు అనే వ్యక్తి ఇంటి నుంచి గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్ర షోలాపూర్‌కు చెందిన యోగేష్ వద్దకు తీసుకెళ్తుండగా కొత్తగూడెం పోలీసులు పట్టుకున్నారు.

ఇద్దరు నింధితులకి సోలార్‌పూర్‌కు చెందిన యోగేష్ డబ్బులు ఇచ్చి గంజాయిని తీసుకొని రమ్మని చెప్పగా వీరు గంజాయిని వ్యాన్‌లో తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. గంజాయిని విక్రయించిన రాజు, కొనుగోలు చేయడానికి ప్రయతిననంచిన యోగేష్, రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నింధితులను చాకచక్యంగా పట్టుకున్న త్రీటౌన్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు అధికారులు, సిబ్బందిని ఎస్పీ రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

# వామ్మో... హోటళ్లు ...!

(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యత బట్టబయలైంది. పురుగుల, ఫంగస్, దుర్వాసన వెదజల్లుతున్న ఐస్‌క్రీంల విక్రయం, హానికరమైన రంగురంగుల బిర్యానీ అమ్మకాలు అపరిశుభ్రత పరిసరాల్లో ఆహారం తయారీ అధికారుల కంట పడింది. దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగు చూడడంతో కొందరు హోటల్ యజమానులపై అధికారులు ఫైర్ అయ్యారు. పట్టణంలోని మూడు హోటల్ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా భారీగానే జరిమానా విధించారు. నాణ్యత లేని ఆహార పదార్థాలను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. భద్రాచలం పట్టణంలో వెలుగు చూసిన ఈ హోటల్స్ బాగోతం తీవ్ర సంచలనం సృష్టించింది. మరికొన్ని హోటల్స్‌లో సైతం ఇదే పరిస్థితి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా ఇష్టం వచ్చిన ధరలకు ఆహార పదార్థాలను విక్రయిస్తూ యాత్రికుల నుంచే కాకుండా స్థానికుల నుంచి కూడా సొమ్ములు గుంజుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



### -ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు

భద్రాచలంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీభద్ర గ్రాండ్ హోటల్, శ్రీగౌతమీ స్పైసీ హోటల్, శ్రీరాఘవేంద్ర టిఫిన్ అండ్ మీల్స్ హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ బృందాలు వి.జ్యోతిర్మయి జోనల్ అధికారిని ఆధ్వర్యంలో సోదాలు జరిపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. శ్రీభద్రా హోటల్ నందు రిఫ్రిజిలేటర్‌లో ఉంచిన 88 లీటర్ల ఐస్‌క్రీం ఫంగస్, పురుగులతో దుర్వాసన రావడంతో జోనల్ ఫుడ్ సేఫ్టీ అధికారిని వీ.జ్యోతిర్మయి హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రూ.36వేలు విలువ చేసే బూజు, పురుగులు పట్టిన ఐస్‌క్రీంను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేశారు. హానికరమైన రంగుల బిర్యానీ తదితర ఆహార పదార్థాలలో కలిసి అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేసి అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న సదరు హోటల్ యాజమాన్యంకు ఎఫ్ఎస్ఎస్ఏ చట్టానికి సంబంధించిన నోటీసులను జారీ చేసి సుమారు 10 కేజీల రంగు కలిపిన బిర్యానిని ధ్వంసం చేసి గ్రామపంచాయతీ కార్యాలయం వారిచే రూ.10వేల జరిమానా విధించి రెక్టిఫికేషన్ కోసం హోటల్ మూసి వేసినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రకటించారు. గౌతమీ స్పైసీ నందు దుమ్ముధూళితో కూడి ఈగలు, పురుగులతో అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తూ హానికరమైన రంగులను ఆహార పదార్థాలు వినియోగిస్తున్నందున పెస్ట్ కంట్రోల్ చేయకుండా ఆహార పదార్థాలు తయారు చేస్తున్న చోట డ్రైనేజీ వాటర్, చెత్తా ఈగలు ఉండడంతో నిలువ చేసిన ఆహార పదార్థాలు రిఫ్రిజిలేటర్‌లో ఉంచడం గమనించడంతో అవన్ని ధ్వంసం చేసి ఆ యాజమాన్యానికి ఎఫ్ఎస్ఎస్ఏ చట్టపరమైన నోటీసులు జారీ చేసి గ్రామపంచాయతీ భద్రాచలం వారిచే రూ.25వేలు జరిమానా విధించి నిర్ణీత గడువులో రెక్టిఫై చేయించుకోకపోతే హోటల్ శాశ్వతంగా సీజ్ చేస్తామని హెచ్చరించినట్లు అధికారులు వెల్లడించారు. రాఘవేంద్ర టిఫిన్స్ అండ్ మిల్స్ హోటల్‌లో అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేస్తూ పాలల్లో, ఇడ్లీ పిండిలో సచ్చిపోయిన ఈగలు, వండిన వంకాయ, టమాట కూరలో బిల్డింగ్ కప్పు నుంచి బూజు మట్టి వ్యర్థపదార్థాలు రాలి పడి ప్రజలకు అమ్ముతున్నందున లైసెన్స్ డిస్లై చేయకుండా ఉండడం వలన సబ్బులు, డిటర్జన్, కెమికల్స్ ఉండే ప్రదేశంలో పల్లీలు, ఇడ్లీ పచ్చడి వంటివి పెట్టి కల్తీకి పాల్పడుతుండడం వలన వారికి మూడు రకాల నోటీసులు జారీ చేసి రూ.5వేలు పెనాల్టీ విధించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రకటించారు. ప్రజలకు అమ్మే ఆహారం శుచిగా, శుభ్రంగా సురక్షితంగా ఉండాలని, లాభార్జన కోసం, ధనార్జన కోసం ఎటువంటి కల్తీలకు పాల్పడి ప్రజల ఆరోగ్యంతో చెలగాడం ఆడితే క్రిమినల్ కేసులు, అవసరమైతే కేసు తీవ్రతను బట్టి జైలుకు పంపించడం జరుగుతుందని స్పెషల్ డ్రైవ్ జోనల్ అధికారిణి వీ.జ్యోతిర్మయి పత్రికలకు విడుదల చేసిన వివరాలలో పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ దాడుల్లో భద్రాద్రికొత్తగూడెం ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఆర్.కిరణ్‌కుమార్, యాదాద్రి, నల్గొండ ఫుడ్ ఇన్స్‌పెక్టర్ పీ.స్వాతి, వనపర్తి, గద్వాల్ ఫుడ్ ఇన్స్‌పెక్టర్ వీ.నీలిమ, భద్రాచలం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ కృష్ణార్జునరావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా భద్రాచలంలో కొన్ని హోటల్స్‌లో అధిక ధరలకు ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారని ఆహార ప్రియులు తరుచూ ఆరోపిస్తున్న విషయం విధితమే. నిత్యం వచ్చే యాత్రికుల నుంచి కూడా అల్పాహారం, భోజనం ధరలు విపరీతంగా పెంచి నాణ్యత లేని ఆహార పదార్థాలను అందిస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. ఇతర హోటల్స్‌పై కూడా దృష్టి సారించాలని భక్తులను, స్థానికులను దోచుకుంటున్న కొందరి హోటల్ యజమానులపై చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తుంది.

# రాజకీయాల్లో మంచి నాయకుడిని కోల్పోయాం

## - సంతాన సభలో వద్దిరాజు,కూనంనేని, పువ్వాడ





తల్లాడ, మే 27, ప్రభాతవార్త

సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరి గుర్తింపు తెచ్చుకున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు అన్నారు. సోమవారం దశదిన సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభకు ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాయల శేషగిరిరావు నాలుగు దశాబ్దాల రాజకీయాల్లో తనకంటూ గుర్తింపు పొందారని, ఆయన అనేక ఆటుపోట్లను కూడా ఎదుర్కొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1987లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి సహకారం రంగంలో మూడు సార్లు చైర్మన్‌గా విజయం సాధించి, మరణానికి ముందు డిసిఎంఎస్ చైర్మన్ వరకు పనిచేశారని, శేషగిరిరావుకు ఉన్నతాధికారులతో నేరుగా సందర్భాలుండేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, దిరిశాల దాసూరావు, సిపిఐ కార్యదర్శి పోట్రు ప్రసాద్, బాగం హేమంతరావు, జట్పిటిసి దిరిశాల ప్రమీల, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మువ్వా మురళీధరరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, డి. వెంకటలాల్, కేతినేని చలపతి, రిటైర్డ్ వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు కొండపల్లి సత్యప్రసాదరావు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి



కొణిజర్ల, మే27,ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొణిజర్ల మండల కమిటీ ఆధ్వరనయంలో అమ్మపాలెంలో ఉపాధి పని ప్రదేశాన్ని సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం 2005లో వామపక్షాల ఒత్తిడితో నాటి యూపిఏ వన్ ప్రభుత్వం తెచ్చింది. 2014 వరకు రూ.98వేల కోట్ల బడ్జెట్‌లో కేటాయించి కొంతమేరకైనా ఉపాధి కూలీలకు ఉపాధి మెరుగైంది. 2014లో అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి గత పది సంవత్సరాలుగా ఉపాధి పనిని రద్దు చేయాలని అనేక షరతులు విధిస్తూ, ఉపాధిలో కుల విభజన తెచ్చి రెండు పూటలా పనిచేయాలని నిబంధన పెట్టి కొలతల పద్ధతిని కట్టిన తరం చేసి పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేకుండా సమ్మర్ అలవెన్సు ఇవ్వకుండా పనిముట్లు ఇవ్వకుండా ఉపాధి కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని సత్యనారాయణ అన్నారు. ఇందులో భాగంగా బిజెపి అధికారంలోకి వచ్చాక ఏటేటా బడ్జెట్ తగ్గిసూనత 2024-25 రూ.49లక్షల కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ.52వేల కోట్లు కేటాయించి చేసిన పనికి వేతనం ఇవ్వకుండా ఉపాధి పనికి కూలీలు రాకుండా నిబంధనలు తెచ్చి పేదలను ఉపాధికి దూరం చేస్తుందని ఆయన అన్నారు. గ్రామాల్లో అవసరమైన పనిదినాలను ముందే గుర్తించి ఇవ్వాలనానరు. కేంద్ర బడ్జెట్‌లో రూ.3లక్షల కోట్లు కేటాయించాలని, రోజుకూలి కేరళ తరహాలో రూ.600లు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంట్లు, మంచినీళ్ళు, మెడికల్ కిట్లు సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి కూలీలకు కూలి బందు , కూలి భీమా పథకం కేంద్ర ప్రభుత్వం తెచ్చి చట్టం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉపాధి పని రక్షణ కోసం కార్మికులు జూన్7 వరకు మండల కేంద్రాలు జూన్ 10 వరకు జిల్లా కేంద్రాల్లో నిరసనలు ధర్నాలు చేపట్టాలని ఆయనపిలుపునిచ్చారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి వ్యవసాయ కార్మికుడికి సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామనానరు. కార్మికుడికి సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామనానరు. దళిత, గిరిజనులకు సొంత స్థలం ఉంటే రూ.6లక్షలు ఇంటి నిర్మాణానికి , ఇతరులకు రూ.5లక్షలు ఇస్తామన్నారు. వెంటనే అమలు చేయాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి ఇళ్ళు నిర్మించే వాళ్ళు ఉన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామన్నారు. ఆసరా పెన్షన్‌లు రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంపు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం, స్థానిక నాయకులు గరికపాటి ఏసోబు, కంచర్ల తిరుపతిరావు, పొట్లపల్లి హుస్సేను, అయినాల లక్ష్మయ్య, కేలాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటే క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి









కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువులతో పాటే క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని జీఎం సెక్యూరిటీ, పర్సనల్అండ్ ఆర్‌సీ (ఎఫ్‌ఏసీ) బీఆర్.దీక్షితులు అన్నారు. సింగరేణి కార్పొరేట్ ఏరియా వర్క్స్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలు పరిసర ప్రాంతాల్లోని 18యేళ్ల లోపు బాలబాలికలకు అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, ఫుట్‌బాల్, ఉషు, కరాటే క్రీడలతో పాటు చిత్రలేఖనం విభాగంలో ఉచితంగా క్రీడా శిక్షణా శిబిరాలను ఏప్రిల్ 24 నుంచి మే 20 వరకు నిర్వహించారు. సోమవారం ఈ క్రీడాశిబిరాల ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ దీక్షితులు మాట్లాడుతు చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలకు, సృజనాత్మకతకు క్రీడలు ఎంతో అవసరమన్నారు. దీని ప్రాధాన్యతను గుర్తించిన సంస్థ క్రీడాభివృద్దికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి ప్రోత్సహిస్తుందన్నారు. శిక్షణా శిబిరాల్లో నేర్చుకున్న క్రీడలను తప్పక సాధన చేయాలని, చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు ధృవీకరణ పత్రాలు, స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. కార్యక్రమాలో ఏజీఎం (పర్సనల్) కె.శ్రీనివాసరావు, గుర్తింపుసంఘం( ఏఐటీయుసీ) బ్రాంచీ కార్యదర్శి ఎస్‌వీ.రమణ మూర్తి, ప్రాతినిధ్యసంఘం ఉపాధ్యక్షుడు (ఐఎన్‌టీయుసీ) పీతాంబరం, కార్పొరేట్ సీఎంఓ ఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్‌రెడ్డి, సీనియర్ పీవోఅండ్‌స్పోర్ట్స్ మేనేజర్ జీకే.కిరణ్ కుమార్, కార్పొరేట్ హానరరీ కార్యదర్శి టి.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఏవీ.రమేష్, క్రీడా శిక్షకులు, బాలబాలికలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఎమ్మెల్సీఎలక్షన్ ప్రక్రియను పరిశీలించిన మంత్రి తుమ్మల



కల్లూరు, మే 27, ప్రభాతవార్త

తెలంగాణ వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం వెళుతూ మార్గమద్యంలో కల్లూరు ఎమ్మెల్సి ఎలక్షన్ పరిశీలనపై ఆగి పట్టభద్రుల ఓటర్లతో మాట్లాడారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు అత్యధిక మెజార్టితో గెలిపించాలని మండల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, తోటకూర శేషగిరిరావు, భాగం ప్రభాకర్ చౌదరి, తండు రాములు, కత్తి కృష్ణారెడ్డి, కాస్తల నరేంద్ర, లక్కిఏని రమేష్, కాకిత రామారావు, హరిబాబు, పాపబత్తిని నగేష్, తాళ్ళూరి రమేష్, కిష్టంశెట్టి ఏడుకొండలు, పెద్దబాయి నరసింహారావు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆళ్ళకుంట



కల్లూరు, మే 27, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్లూరు పట్టణానికి చెందిన మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడు ఆళ్ళకుంట నరసింహారావును బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియమించారు. ఈ నియామక పత్రాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా అందించారు. బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ఆళ్ళకుంటను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్ చౌదరి, ఎంపిటిసి గోపిరెడ్డి, యాస శ్రీకాంత్, పెద్దబోయిన శ్రీను, నల్లగట్ల కిషోర్, మేకల సాంబశివరావు (కాంగ్రెస్ సాంబ), బొడ్డు ఉపేందర్ గౌడ్, బొల్లం రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



తల్లాడ, మే 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ఎర్రి నరసింహారావు సోదరుడు పంచెకట్టు వేడుకల్లో చిన్నారులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీర్వదించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, గోవిందు శ్రీను, తుమ్మలపల్లి రమేష్, ఐనాల రామలింగేశ్వరరావు, గణేశుల రవి, తోట మురళి, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా గోవులను తరలిస్తున్న ట్రాలీని పట్టుకున్న ధార్మిక సంఘాలు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని గోదావరి వంతెన మీదుగా అక్రమంగా గోవులను తరలిస్తున్న ట్రాలీని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, భద్రాద్రి గో సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నట్లు సమాచారం. పట్టుబడిన ట్రాలీలో నాలుగు గోవులు ఉండగా ... వాటిని స్థానిక పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిసింది. ఇవి ఎక్కడి నుంచి ఎటు వెళ్తున్నాయి .. దీని వెనుక సూత్రధారులు, పాత్రదారులు ఎవరు అన్నది తేలాల్సి ఉంది. ఏదేమైనా అక్రమ గోవుల రవాణా ఏజెన్సీలో విచ్చలవిడిగా సాగుతున్నట్లు సమాచారం. ఛత్తీస్‌ఘడ్ నుంచి చర్ల మీదుగా గోవులను వివిద మార్గాల ద్వారా జంతు కబేళాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై పోలీసులు గట్టి నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

## ఓటు హక్కును వినియోగించుకున్న వల్లూరుపల్లి వంశీకృష్ణ దంపతులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తాళ్ళూరి చారిటబుల్ ఫస్ట్ డైరెక్టర్ మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయరేణుక దంపతులు, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటింగ్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధ్ధమని ఇరవెండి మాజీ ఎంపీసీటీ సభ్యుడు వల్లూరిపలి వంశీకృష్ణ అన్నారు.

## దుమ్ముగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా జరిగింది. దుమ్ముగూడెం గ్రామంలోని పోలింగ్ బూత్ నెంబర్ 229లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ అధికారులు నిర్వహించారు. దుమ్ముగూడెం మండలంలోని పట్టభద్రుల ఓటర్లు 1010 మంది ఓటర్లు ఉండగా అందులో 696 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 390, స్త్రీలు 306 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలో పోలింగ్ స్టేషన్ వద్ద గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్ విలేకర్లకు తెలిపారు.



## పోలింగ్ బూత్ ఏజెంట్‌గా మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో సోమవారం జరిగిన ఉమ్మడి ఖమ్మం, నల్గొండ వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలసందర్భంగా కాంగ్రెస్ అభ్యర్ధి అయిన తీన్మార్ మల్లన్న ఏజెంట్‌గా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఏజెంట్‌గా అవతారమెత్తారు. దుమ్ముగూడెం గ్రామంలో 229 పోలింగ్ బూత్‌లో పొదెం వీరయ్య ఏజెంట్‌గా ఉన్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆయన ఉత్సాహాన్ని నింపారు. మూడు సార్లు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేసి ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ తరుపున బూత్ ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టడంతో కొందరు విస్మయాన్ని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం కాంగ్రెస్ పార్టీలో వీరవిధేయుడుగా పనిచేసిన పొదెం వీరయ్య ఏజెంట్‌గా బాధ్యతలు చేపట్టడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు.

## ఘనంగా జవహార్‌లాల్ నెహ్రూ వర్ధంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భారతదేశ ప్రథమ ప్రధాని, భారతరత్న పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ 60వ వర్ధంతిని సోమవారం దుమ్ముగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జవహార్‌లాల్ నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, మాజీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావులు మాట్లాడుతూ .. భారతదేశ స్వాతంత్ర్యం పోరాటంలో కీలక భూమిని పోషించి భారతదేశ మొట్టమొదట ప్రధానిగా నెహ్రూ దేశానికి ఎనలేని సేవలు చేశారని, 17 సంవత్సరాలు ప్రధానిగా భారతదేశంలో దేశ ప్రజలకు సేవలు చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళేందుకు తన వంతు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, కుంజా శ్రీనివాస్, పూజారి సూర్యచంద్రరావు, కనుబుద్ధి దేవా, గడ్డం బాలాజీ, డింగి సందీప్‌రెడ్డి, కెల్లా శేఖర్, లంకా రాంప్రసాద్, పూజారి రాజేష్, మట్టా శేఖర్, పాయం వెంకటేష్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం మొరంపల్లి బంజర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అశ్వాపురం మండలంలోని పాములపల్లి గ్రామానికి చెందిన కుంజా రాజశేఖర్(32) ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో మోరంపల్లి బంజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని డివైడర్ను అదుపుతు తప్పి ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. ఈ క్రమంలో మణుగూరు నుంచి పాల్వంచ వెళ్తున్న ఇసుక లారీ టిఎస్29టి3789 లారీ అతనిపై నుంచి లారి టైర్లు ఎక్కి దూసుకుపోవడంతో అక్కడికక్కడే రాజశేఖర్ మృతి చెందాడు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకుని మృత దేహాన్ని పోస్టుార్టం నిమిత్తం బూర్గంపహాడ్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం, లారీని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సి ఉప ఎన్నికల పోలింగ్ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుండి ఓటర్లు తమ ఓటు హక్కు కోసం బారులు తీరారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకన్నారు. మొత్తం ఓటర్లు 2078 కాఅ, 235 పోలింగ్ బూత్‌లో పురుషులు 468, స్త్రీలు 298 మంది మొత్తం 766 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, అదే విధంగా 236 పోలింగ్ బూత్‌లో పురుషులు 386, స్త్రీలు 295 మొత్తం 681 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 1447 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమారు 66శాతం మంది తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, తహసిల్దార్ ముజాహిద్దు పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా ఎంపిడిఓ జములారెడ్డి పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐలు సుమన్, నాగ భిక్షంలు బందోబస్తు్ను పర్యవేక్షించారు.



## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



పట్టటభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం భద్రాచలం పట్టణంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే పట్టణానికి చెందిన ఓటర్లు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని నన్నపనేని మోహన్ స్కూల్, గర్ల్స్ హై స్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి ఎన్నికలను పర్యవేక్షించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయం సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆయా పోలింగ్ కేంద్రాలకు సమీప ప్రాంతాల్లో మొహరించి ఓటర్లకు ఓట్ల స్లిప్పులను అందజేస్తూ సహకరించారు. సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగగా పోలింగ్ సామాగ్రిని తదుపరి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

*రఘునాథపల్లి, మే 27 ప్రభాతవార్త :*



వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా రఘునాథపల్లి మండలంలో లింగాలఘణపు రం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. లింగాలఘణపురం జడ్పీటీసీ, రాష్ట్ర యువజన నాయకులు గుడి వంశీధర్‌రెడ్డి స్వగ్రామం రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామం కావడంతో ఆయన రఘునాథపల్లి మండలకేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# మధిరలో 69.83శాతం పోలింగ్









**మధిరరూరల్, మే 27, (ప్రభాతవార్త):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధిరలో 69.83శాతం పోలింగ్ నమోదైంది. 3388మందికిగానూ 2366మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మధిలో టీవీఎం, సీపీఎస్ హైస్కూళ్లలో ఆరు పోలింగ్ బూతులను ఏర్పాటుచేశారు. పురుషులు 2130మందికిగానూ 1533మంది, మహిళలు 1257మందికిగానూ 833మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రం చివరిగంటలో పరుగులు పెట్టింది. పోలింగ్ సరళిని తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వరరావులు పర్యవేక్షించారు. సీఐ మధు ఆధ్వర్యంలో ఎస్ఐలు సంధ్య, లక్ష్మీభార్గవి పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఎర్రుపాలెంలో 66.08శాతం పోలింగ్ నమోదు



**ఎర్రుపాలెం, మే 27, (ప్రభాతవార్త):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎర్రుపాలెం మండలంలో 66.08శాతం పోలింగ్ నమోదైంది. 1905మందికిగానూ 1259మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎర్రుపాలెం జడ్పీఉన్నత పాఠశాలలో రెండు బూతులను ఏర్పాటుచేశారు. పురుషులు 1271మందికిగానూ 830మంది, మహిళలు 634మందికిగానూ 429మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. తహసీల్దార్ ఉషాశారదా పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



**బోనకల్, మే 27, (ప్రభాతవార్త**

ఖమ్మం, నల్గొం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం బోనకల్ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 1971 మంది ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా 1371 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 681, కాగా మహిళలు 490 మంది ఓటు వేశారు 69.55 శాతం పోలింగ్ నమోదు అయింది. జంబో బ్యాలెట్ పేపర్ కావడంతో పాటు ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేసే నెంబర్లు ఎక్కువ ఉండడంతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎక్కువ సయం పట్టింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపిడిఒ ఎల్.రాజు, గిర్దావర్ గగులోత్ లక్ష్మణ్ క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ ఎన్నికల తీరును మధిర సిఐ మధు, స్థానిక ఎస్ఐ మధుబాబుతో కలిసి పరిశీలించారు.

## తీన్మార్ మల్లన్నదే విజయం



**బోనకల్, మే 27, (ప్రభాతవార్త**

సోమవారం జరిగిన ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నదే విజయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు వెల్లడించారు. ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్‌కుమార్, సిపిఎం నాయకులు బంధం శ్రీనివాసరావులతో కలిసి మాట్లాడుతూ బోనకల్ మండలంలో 1900 పైచిలుకు ఓటు ఉండగా సుమారు 1400 ఓట్లు పోలైనట్లు తెలిపారు పోలైన ఓట్లలో 50 శాతానికి మించి తీన్మార్ మల్లన్నకు పడే అవకాశం ఉందన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో పల్లా రాజేశ్వరరెడ్డిని ప్రజలు గెలిపించినప్పటికీ తన స్వార్థం కోసం ఆయన రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమయ్యాడన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేసిన కేసిఆర్ టిఆర్ఎస్‌ను కుడా గెలిపించే పరిస్థితి లేదన్నారు. తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఎం మండల నాయకులు గుగులోత్ పంతు, తెల్లాకుల శ్రీనివాసరావు, ఉప్పెర శ్రీను, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్, కర్నాటి రామకోటేశ్వరరావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, పొసంగుల పొటి కోటేశ్వరరావు, చిలక వెంకటేశ్వర్లు, వెన్నంశెట్టి సుబ్బారావు, దామాల బాబు, చేబ్రోలు వెంకటేశ్వరరావు, మల్లిఖార్జున్, పల్లిపాటి తిరుపతిరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్, యూత్ నాయకులు భూక్యా భద్రనాయక్, కోఆప్షన్ సభ్యులు షేక్ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## వాసుదేవరావుపై దౌర్జన్యానికి ఖండన



**మధిరరూరల్, మే 27, (ప్రభాతవార్త):** ముదిగొండలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవకి వాసుదేవరావుపై కాంగ్రెస్ గూండాలు దౌర్జన్యానికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, పెరుమాళ్లపల్లి విజయరాజు మాట్లాడుతూ వాసుదేవరావు కారును ధ్వంసం చేసేందుకు ప్రయత్నించటం సిగ్గుచేటన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండించాలన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు చిలివేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, కుక్కల రాము, దోర్నాల రవీంద్ర, బియ్యవరపు రామకృష్ణ, శివరాజ్ సుమంత్, దినకర్, శ్రీనివాసరెడ్డి, శ్రీహరి, కృష్ణ పాల్గొన్నారు.

## నెహ్రూ వర్ధంతి వేడుకలు



**మధిరరూరల్, మే 27, (ప్రభాతవార్త):** భారతదేశ తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్‌నెహ్రూ వర్ధంతి వేడుకలను సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సహకారం లేకుండా 21వ శతాబ్దపు భారతదేశాన్ని ఊహించలేమన్నారు. దేశ తొలి ప్రధాని వారసత్వం భారతదేశం యొక్క ఆలోచనలకు, లౌకికవాదం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం వంటి విలువలకు మార్గదర్శకంగా నిలుస్తుందని నెహ్రూ ప్రస్తావన లేకుండా భారతదేశ చరిత్ర పూర్తికాదన్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి ఆయన ఒక ఆర్కిటెక్ట్‌లా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, నిడమానూరి వంశీకృష్ణ, అయిలూరి సత్యనారాయణరెడ్డి, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, మైలవరపు చక్రీ, కోట నాగరాజు, కోట దేవిడ్, జింకల కోటేశ్వరరావు, ఆవుల కిరణ్, జమీల్‌పాషా, ఆళ్ల కృష్ణ, తోట సాయి పాల్గొన్నారు.

## కణితి తొలగింపు ఆపరేషన్ విజయవంతం



**మధిరరూరల్, మే 27, (ప్రభాతవార్త):** మధిరలో అత్యాధునిక, ఎన్నో పెద్ద ఆపరేషన్లు జరిగే కేవీఆర్ హాస్పిటల్‌లో మరొక కలికితురాయి వచ్చిచేరింది. మధిరకు చెందిన ఓ యువకుడు కొన్ని సంవత్సరాల నుంచి పాంక్రియాటైటిస్ వచ్చి పాంక్రీయాస్ కుళ్లిపోయి విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లోని వైద్యులను సంప్రదించగా ఆపరేషన్‌కు లక్షల్లో ఖర్చవుతుందని తెలిపారు. దీంతో ఆ యువకుడు మధిరలోని కేవీఆర్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ కోట రాంబాబును సంప్రదించాడు. ఆయువకుడికి స్కానింగ్ చేయగా పాంక్రీయాస్ కణితి ఉందని తేలింది. డాక్టర్ కోట రాంబాబు, సిబ్బంది పర్యవేక్షణలో ఆయువకుడికి ఆపరేషన్ చేసి కణితిని తొలగించారు. విజయవంతంగా ఆపరేషన్ పూర్తిచేసినందుకు యువకుడు కుటుంబసభ్యులు డాక్టర్ రాంబాబు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఇటువంటి జబ్బులు ఎక్కువగా దీర్ఘకాలంగా ఆల్కాహాల్ తాగే వాళ్లలోనే వస్తుందని అందువలన ఆల్కాహాల్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

## బిజెపి సీనియర్ నేత పూనాటి మృతి



**వైరా, మే27,(ప్రభాతవార్త):** వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు పూనాటి వెంకటేశ్వరరావు(76) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. గత నాలుగు దినాలుగా గుండె సంబంధిత సమస్యతో ప్రసూన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు బిజెపి వైరా మండల అధ్యక్షునిగా, బిజెపి మధిర, ఇంచార్జిగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా, బిజెపి రాష్ట్ర నేతగా సైతం పనిచేశారు. వెంకటేశ్వరరావు అంత్యక్రియలు మంగళవారం ఉదయం ఆయన స్వగ్రామం కెజి సిరిపురం గ్రామంలో మంగళవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. పూనాటి వెంకటేశ్వరరావు మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేశారు.

# అగ్నిబాధిత కుటుంబానికి అండగా జాయ్‌స్టైల్ ఫౌండేషన్

## బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ

చండ్రుగొండ, మే 27 - (ప్రభాతవార్త): చండ్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన కుంజా జాడ్సన్(రామకృష్ణ) నూతనంగా ఏర్పాటు చేసిన జాయ్‌స్టైల్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు మేము సైతం అంటూ అమెరికాలో ఉంటున్న తన స్నేహితుడు మేము సైతం అంటూ జాయ్ ఫౌండేషన్ ద్వారా తనవంతుగా సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకొచ్చారు. అందులో భాగంగానే ఈ నెల 31వ తేదీన తన కుమారుడు అర్జున్ భార్గవ్ మూడో పుట్టినరోజు సందర్భంగా గత వారం రోజుల క్రితం తిప్పనపల్లి గ్రామ పంచాయతీ



మహ్మద్‌నగర్‌లో షేక్ బడే సాహెబ్ అనే వ్యక్తి పూరిల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో కాలి సర్వం కోల్పోయిన కుటుంబానికి నెలకు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులు సోమవారం జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రామకృష్ణ, కృష్ణవేణిల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... తన మిత్రుడు మంచి ఆలోచన చేశారని, తన కుమారుడు జన్మదినం వేడుకలు సందర్భంగా ఒక కుటుంబానికి రైస్ నిత్యావసర సరుకులు మాఫౌండేషన్ ద్వారా అందజేయడం చాలా సంతోషిస్తున్నామన్నారు. అది నా మిత్రుడు కావడం గర్విస్తున్నామని, ఇలానే ఆపదలో ఉన్న వారికి మేమున్నాం అంటూ మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లాజరస్, నాగరాజు, మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

చండ్రుగొండ, మే 27 - (ప్రభాతవార్త): చండ్రుగొండలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు 7.30 గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బారులు తీరారు. 789 మంది ఓటర్లకు గాను 554 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. 235 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోలేక పోయారు. చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడంతో మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన ఓటర్లు అక్కడే తమ ఓటుహక్కు సద్వినియోగం చేసుకున్నారు. దివ్యాంగులు,





వృద్ధ ఓటర్లకు కుర్చీలు ఏర్పాటు చేయలేదని పలువురు ఓటర్లు చెప్పడంతో జోనల్ అధికారులు షామియానా, తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయించారు. పలువురు ఓటర్లు అసౌకర్యం కలగకుండా ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటింగ్ ఎలా జరుగుతుందో పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యేజారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పోలింగ్ సరళిని పరిశీలించారు. చండ్రుగొండ ఎస్సై మాచినేని రవి అన్ని ఏర్పాట్లు పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చండ్రుగొండకు చేరుకొని పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి నాయకులతో మాట్లాడారు.

--------------------------------





చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి



రుద్రంపూర్, మే 27 - (ప్రభాతవార్త): సీపీఐ, సీపీఎం, టీజేఎస్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి గెలిపించాలని నాయకులు కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్, సీపీఐ, టీజేఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి వనమా



కొత్తగూడెం, మే 27 - (ప్రభాతవార్త): పట్టణంలోని రామచంద్ర ఉన్నత పాఠశాల, మహిళా కాలేజీ, సింగరేణి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట నాయకులు వనమా రాఘవేందర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించిన ఎడవల్లి



కొత్తగూడెం, మే 27 - (ప్రభాతవార్త): నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ బూత్‌ల వద్ద నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, పితాంబరం, రజాక్, ఏ బ్లాక్ అధ్యక్షుడు చావా వీరయ్య చౌదరి, మేరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాగేంద్ర త్రివేది, ముత్యాల హనుమంతరావు, చీకటి కార్తీక్, శివప్రసాద్, ఏలూరి రాజు, బీఎన్ చారి, సాంబయ్య, చిన్ని మధుసూదన్‌రావు, కొదురుపాక రాజేంద్రప్రసాద్, యాకూబ్, పూర్ణ, కొప్పుల రమేష్, దేవీలాల్, గోవర్ధన్, సారంగపాణి, జెట్టి మోహన్, రాజ్‌గౌడ్, వేలేటి వెంకటేశ్వర్లు, వాసాల వెంకట్, మిత్రపక్ష నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ



కొత్తగూడెం అర్బన్, మే 27 - (ప్రభాతవార్త): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావులు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కాపు కృష్ణ, వనమా రాఘవేందర్‌రావు, కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మొగిలి



కొత్తగూడెం స్పోర్ట్స్, మే 27 - (ప్రభాతవార్త): ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేసన్ ఉపాధ్యక్షుడిగా తైక్వాండో మాస్టర్ మొగిలి నియమితులయ్యారు. గత 25 సంవత్స రాలుగా జిల్లా కేంద్రంలో విశిష్ట సేవలందించి ఎం దరో విద్యార్థులను తీర్చిదిద్దిన కొత్తగూడెంకు చెం దిన తైక్వాండో మాస్టర్ ఇనిగాల మొగిలి ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం జిల్లా జూబ్లీ క్లబ్‌లు నిర్వహించిన క్రీడా ఎన్నికల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగించి చివరకు అతన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా నియమించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నిట్ట ప్రసాద్, దానియేల్ విజయ్‌రాజ్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## మొక్కల రాజశేఖర్‌ను అభినందించిన 'కాపు' దంపతులు



కొత్తగూడెం అర్బన్, మే 27 - (ప్రభాతవార్త): ప్రతీ రోజు క్రమం తప్పకుండా 14 రోజుల నుంచి క్రమం తప్పకుండా మొక్కలు నాటుతున్న మొక్కల రాజశేఖర్‌ను ఇటీవల వరల్డ్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు గుర్తించి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేయడం మన జిల్లా వాసులు అందరూ కూడా సంతోషించే విషయం. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టీబీజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ దంపతులు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, ఎండీ ఖాజా, షేక్ షమీ, షరీఫ్, సుందర్ పాషి, రహీం, పెంటయ్య, కనకరాజు, సూరిబాబులు పాల్గొన్నారు.

## సరోజిని మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

చుంచుపల్లి, మే 27 - (ప్రభాతవార్త): మండలంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న చెరుకూరి సరోజిని మృతికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్‌చంద్‌లు ఉన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన వనమా



*చుంచుపల్లి, మే 27 - ప్రభాతవార్త:*

చుంచుపల్లి మండలంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేందర్‌రావు పరిశీలించారు. పోలింగ్ సరళిని పరిశీలించి మాట్లాడారు. వారి వెంట ఎంపీపీ బదావత్ శాంతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తరగతుల ప్రారంభానికి ముందే సింగరేణి విద్యాసంస్థల్లో సిబ్బందిని సమకూర్చాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 27 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి పాఠశాలలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీల్లోఅవసరమైన స్టాఫ్ అవసరమైన టీచర్లు అవసరమైన లెక్చరర్లు, అవసరమైన డిగ్రీ కాలేజీ లెక్చరర్లు అందరినీ జూన్ 12వ తేదీలోపు కాలేజీలు రీఓపెనింగ్ నాటికి అన్ని సౌకర్యాల కోసం ముందే అందరి దగ్గర నుంచి లెటర్లు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. జూన్ 12వ తేదీ నాటికి అవసరమైన సిబ్బందిని అందరూ విధుల్లో వచ్చేలా నోటిఫికేషన్లు ముందే వేసి సెలక్షన్ ప్రాసెస్ చేయాలని అన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



*పాల్వంచ క్రైం, మే 27 - ప్రభాతవార్త:*

ఏడాది నుంచి కిడ్నీ, లివర్ సమస్యతో బాధపడుతున్న వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. పాల్వంచలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన మాలోత్ రామా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. ఎప్పటికీ నయం కాకపోవడంతో రోజూ మనోవేదన చెందేవాడు. అయితే సోమవారం మధ్యాహ్నం బయటికి వెళ్లి వచ్చిన భార్య కవిత ఇంటికి వచ్చి చూడగా తన భర్త ఇంట్లో లేకపోవడంతో పక్కనే ఉన్న తమ మామ ఆలియా ఇంటికి వెళ్లి చూసింది. ఆ ఇంటి ముందు గదిలో ఫ్యాన్‌కు వేలాడుతూ రామా కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గర్ల్స్ కరాటే ప్రాక్టిస్‌కు మంచి స్పందన వస్తుంది - యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్

*ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:*

నగరంలో పెవిలియన్ గ్రౌండ్‌లో ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా కరాటే ప్రాక్టీస్ క్యాంపును నిర్వహిస్తున్నారు.ఈ క్యాంపులో సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ గర్ల్స్ సమ్మర్ క్యాంప్ కరాటే ప్రాక్టిస్‌కు ఆడపిల్లలు ప్రతి రోజు ఉదయం 5.30 నుండి సాయంత్రం 7.00గంటల వరకు కరాటే ప్రాక్టీస్ సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకుంటున్నారని మంచి స్పందన వస్తోందని ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ఆకాడమీ కోచ్ యం.సాయిరేఖ బ్లాక్ బెల్ట్ (థర్డ్ డాన్) తెలిపారు. కరాటే ప్రాక్టీస్ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఓ ఆడపిల్లలు ఎక్కడో ఒక చోట ఏదో ఒక రకంగా పురుషుల నుండి దాడులు ఎదుర్కొంటున్నారని అటువంటి దాడులను అరికట్టేందుకు ఆడపిల్లల ఆత్మరక్షణ కోసం శారీరక దృఢత్వం పెంపొందించుకునేందుకు కరాటే ఎంతో ఉపయోకరంగా ఉంటుందని తెలిపారు. సెల్ఫ్ డిఫెన్స్ ఫర్ గర్ల్స్ పేరుతో ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా క్యాంపు అనంతరం తక్కువ ఫీజుతో రెగ్యులర్ కరాటే స్కూల్ అనుభవజ్ఞులైన ట్రైనర్లతో నిర్వహిస్తున్నట్లు సాయిరేఖ తెలియజేశారు. ఆసక్తి ఉన్న ఆడపిల్లలు ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఓటువేసిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

*లక్ష్మీదేవిపల్లి, మే 27 - ప్రభాతవార్త:*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తన భార్యతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. తాను ఒకటో తరగతి నుంచి 10వ తరగతివరకు చదువుకున్న రామచంద్ర హైస్కూల్‌లో వారు ఓటు వేశారు.

## ఎమ్మెల్సీ ఓటు వేసిన కోనేరు



*లక్ష్మీదేవిపల్లి, మే 27 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ సోమవారం తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్నఎమ్మెల్యే కూనంనేని



*చుంచుపల్లి, మే 27 - ప్రభాతవార్త:*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సోమవారం జరిగిన ఉప ఎన్నికలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. చుంచుపల్లి మండలం బాబూక్యాంప్ 271 బూత్‌లో కూనంనేని తన ఓటు వేశారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తాజా, మాజీ ప్రభుత్వ అభ్యర్థి డబ్బు పంపిణీతో గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరేళ్ల పదవిని కట్టబెడితే రాజీనామా చేసి ఉప ఎన్నికకు కారణమైన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అబ్యర్థిని ఎందుకు బరిలో నిలిపిందో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని ఆదరించే పరిస్థితిలో లేరని, రెండు కోట్ల ఉద్యోగాల హామీతో గద్దెనెక్కి కోటి ఉద్యోగాలు రద్దు చేసిన ఆ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూ అవినీతి పాలనను ఎండగడుతున్న మిత్రపక్షాల అభ్యర్థి మల్లన్న గెలుపు ఖాయమన్నారు. ఆయన వెంట జిల్లా సీపీఐ కార్యదర్శి సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, పాల్, శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ ఆలీ పాల్గొన్నారు.








**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ఓట్లు వేసిన కనకేష్ పటేల్ దంపతులు

*పాల్వంచ, మే 27 - ప్రభాతవార్త:*



ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, కాంపెల్లి సంధ్య పటేల్ దంపతులు ఓటుహక్కున వినియోగించుకున్నారు. పాల్వంచలోని పోలింగ్ కేంద్రంలో వారు ఓటు వేశారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



*పాల్వంచ, మే 27 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాల, డీఏవీ స్కూల్‌లో ఉన్న పోలింగ్ బూత్‌లు పరిశీలించి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని స్థానిక కార్యకర్తలను, నాయకులను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ పార్టీ కోసం ఎండను సైతం లెక్క చేయకుండా పనిచేస్తున్న కార్యకర్తలను ఆయన అభినందించారు. వారికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎటువంటి స్వార్థం లేకుండా పార్టీ బలపర్చిన అభ్యర్థి కోసం పనిచేస్తున్న మహిళా మోర్చా కార్యకర్తలను అభినందించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల నాగేశ్వరరావు, భట్టు శివ, మాలోత్ ప్రశాంత్ నాయక్, నందిగం వెంకటరమణ, మాదారపు లక్ష్మణ్, రాజు, సుధాకర్, గిరి గౌడ్, వీరన్న, శ్రీను, తిరుపతయ్య, రాము, కాల్వ ప్రసాద్, ఖయ్యూం, భయ్యా కవిత, సురేష్‌లు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



*పాల్వంచ, మే 27 - ప్రభాతవార్త:*

నాల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమెనమల్సీ ఎన్నికల ఓటింగ్ సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పోలింగ్ బూత్‌ల వద్ద డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పర్యటించారు. సోమవారం స్థానిక బొల్లోరిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వదనద మూడ్ బూత్‌లలో, కేటీపీఎస్ కాలనీలోని డీఏవీ పాఠశాల వద్ద మూడు బూత్‌లలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కొండం వెంకన్న, ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ మిత్ర పక్షాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రశాంతం



ఖమ్మం బ్యూరో, మే 27, ప్రభాతవార్త:

వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రశాంతంగా జరిగింది. ఒకట్రెండు చిన్న ఘటనలు మినహా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగలేదు. సాయంత్రం 4గంటల వరకు ఖమ్మంజిల్లాలో 67.63శాతం పోలింగ్ నమోదు కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 70.01శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం 8గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైన తర్వాత క్రమంగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది.సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కేంద్రాల దగ్గర క్యూలైన్లలో ఉన్న వారిని ఓటేసేందుకు అనుమతించారు. మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పలువురు దివ్యాంగులు కూడా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ దంపతులు ఖమ్మం మహిళా ప్రభుత్వ కాలేజిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ భద్రత, బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. నగరంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూదన్ ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కాలేజిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఖమ్మం ఇందిరానగర్ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఓటేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు సత్తుపల్లిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే విధంగా బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఖమ్మం జిల్లా ముదిగొండలో డబ్బులు తరలిస్తున్నారంటూ బీజేపి నేత దేవకి వాసుదేవరావు వాహనాన్ని కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీజేపి, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. పోలీసుల జోక్యం చేసుకొని ఇరువర్గాలకు సర్దిచెప్పారు.

**ఖమ్మం జిల్లాలో 67.63 పోలింగ్ శాతం నమోదు**

**కొత్తగూడెం జిల్లాలో 70.01శాతం పోలింగ్**

| జిల్లాలు | పోలింగ్‌కేంద్రాలు | మొత్తం ఓటర్లు | పోలైన ఓట్లు | పోలింగ్ శాతం |
|---|---|---|---|---|
| ఖమ్మం | 1181 | 83879 | 56730 | 67.63 |
| భద్రాద్రి కొత్తగూడెం | 55 | 40106 | 28075 | 70.01 |








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా


ఓటేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాఘమయి దంపతులు


ఓటేసిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న దంపతులు


ఓటేసిన ఖమ్మం కలెక్టర్ గౌతమ్ దంపతులు


ఓటింగ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజ్


ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు


సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషా






ఓటేసిన కోనేరు చిన్ని





బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు


ఓటేసిన కోనేరు మాజీ మంత్రి సంభాని




బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి దంపతులు


బారులుదీరిన ఓటర్లు


అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ


సీపీఐ నాయకులు భాగం హేమంత్‌రావు


కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు


బీఎస్పీ నాయకులు యెర్రా కామేష్




# పినపాకలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- ఓటు హక్కు వినియోగించుకున్న 6127 మంది పట్టభద్రుల ఓటర్లు
- పినపాక నియోజకవర్గంలో 72 శాతం పోలింగ్ నమోదు
- అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను పర్యవేక్షించిన డీఎస్పీ రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 27 :*

పినపాక నియోజకవర్గంలో సోమవారం వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతగా ముగిసింది. పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్లు 8,551 మంది ఉండగా 6127 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో 72 శాతం పోలింగ్ నమోదైనట్లు మణుగూరు తహసీల్దార్ తెలిపారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలో పట్టభద్రుల కోసం 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మణుగూరు మండలంలో 3, అశ్వాపురం మండలంలో 2,



బూర్గంపాడు మండలంలో 2, పినపాకలో 1, కరకగూడెంలో 1, గుండాలంలో1, ఆళ్లపల్లిలో 1 చొప్పున మొత్తం 11 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈ పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 6127 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో మహిళలు 2496 మంది, పురుషులు 3631 మంది పట్ట భద్రుల ఓటర్లు ఉన్నారు. మణుగూరు మండలంలో ఏర్పాటు చేసిన 239 పోలింగ్ కేంద్రంలో 666 మంది, 240 పోలింగ్ కేంద్రంలో 723 మంది, 241 పోలింగ్ కేంద్రంలో 737 మంది పట్టభద్రులు తమ ఓటు



హక్కును వినియోగించుకున్నారు. అశ్వాపురం మండలంలో ఏర్పాటు చేసిన 237 పోలింగ్ కేంద్రంలో 507 మంది, 238 పోలింగ్ కేంద్రంలో 441 మంది, బూర్గంపాడు మండలంలో ఏర్పాటు చేసిన 235 పోలింగ్ కేంద్రంలో 766 మంది, 236 పోలింగ్ కేంద్రంలో 681 మంది, గుండాల మండలంలో ఏర్పాటు చేసిన 245 పోలింగ్ కేంద్రంలో312 మంది, ఆళ్లపల్లి మండలంలో ఏర్పాటు చేసిన 244 పోలింగ్ కేంద్రంలో 195 మంది, కరకగూడెం మండలంలో ఏర్పాటు చేసిన 243 పోలింగ్ కేంద్రంలో 452 మంది, పినపాక మండలంలో ఏర్పాటు చేసిన 242 పోలింగ్ కేంద్రంలో 647మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మణుగూరు పోలీస్ సబ్ డవిజన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయమైన సంఘట నలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ప్రతి మండలంలో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించారు. పినపాక నియోజక వర్గం ఆళ్లపల్లి మండలంలో అత్యధికంగా 82 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## సింగరేణి ఉద్యోగుల సేవలు అభినందనీయం

**-మణుగూరు ఏరియా ఏంవీటీసీ మేనేజర్ జి. నాగేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 27 :*



సింగరేణి ఉద్యోగుల సమాజిక సేవలు అభినందనీయమని మణుగూరు ఏరియా ఏంవీటీసీ మేనేజర్ జి. నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం ఏరియా ఏంవీటీసీ కార్యాలయంలో కాలికిగాయంతో ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టు కార్మికురాలు చల్లా వెంకట నర్సమ్మకు రూ. 5100 నగదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏంవీటీసీ అధికారులు,శిక్షకులు, సిబ్బంది ఆధ్వర్యంలో అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేయడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలోఏంవీటీసీ అధికారులు జి.లక్ష్మణ్, బోగా శంకరయ్య, కీర్తి శ్రీనివాస్, రవీచంద్ర, అజయ్, స్వరూప, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

*పినపాక, మే 27, ప్రభాతవార్త*



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక మండలంలో ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉదయం 8 గంటలకు ప్రారంభమైన సాయంత్రం 4 గంటలకు ముగిసింది. మండలంలో మొత్తం 823 మంది ఓటర్లు ఉండగా 647 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 409, మహిళలు 238 మంది ఉన్నారని తహసీల్దార్ తోట సూర్య నారాయణ తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఆయన తెలిపారు.

## ఉపాధి కూలీలను భయబ్రాంతులకు గురిచేసిన కొండచిలువ

*అశ్వాపురం,మే27,ప్రభాతవార్త.*

మండలంలోని రామచంద్రాపురం పంచాయతీ ఉపాధి కూలీలు సోమవారం సమీప అడవిలో ఇంకుడు గుంతలు తవ్వుతుండగా రాళ్ళ



మధ్యలో నుండి 10అడుగుల పొడవున్న కొండచిలువ బయటకు రావడంతో ఉపాధి కూలీలు భయబ్రాంతులకు గురై కేకలు వేయడంతో మగకూలీలు పామును కొట్టి చంపారు. గుంతలు తవ్వేటప్పుడు తేళ్ళు బయటపడటం చూశాం కానీ ఇంతపెద్ద పామును చూడలేదని కూలీలు తెలిపారు.

## అశ్వాపురంలో 74.70శాతం పోలింగ్ నమోదు

*అశ్వాపురం,మే27,ప్రభాతవార్త.*



నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో మండలంలో 74.70శాతం పోలింగ్ నమోదైంది .అశ్వాపురంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో 237కేంద్రంలో 696మంది ఓటర్లకు 507మంది,238కేంద్రంలో 573మంది ఓటర్లకు 441మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.237కేంద్రంలో వెలుతురు సరిగా లేదని ఓటర్లు ఫిర్యాదుచేయడంతో పోలింగ్ ఆఫీసర్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య అశ్వాపురంలో తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ జి అశోక్‌రెడ్డి పర్యవేక్షించారు. మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

## పాలకుర్తిలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

*పాలకుర్తి, మే 27 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గకేంద్రమైన పాలకుర్తిలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా పట్టభద్రులు భారీగా తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కేంద్రం వద్ద పాలకుర్తి తహసీల్దార్ వెంకటేశం, సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ సందర్శించి పర్యవేక్షించారు.

## నేటినుంచి మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్

*ఎడ్యుకేషన్ కేయూ, మే 27 ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లీష్ అధ్యాపకులకు మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఈనెల 28నుంచి (మంగళవారం) నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభ సమావేశం 28వ తేదీ ఉదయం విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో ఉదయం 11గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఏఎస్ విచ్చేస్తారని, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, భౌతికశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య సి.జె.శ్రీలత, రసాయనశాస్త్ర విభాగ అధిపతి ఆచార్య టి.సవితాజ్యోత్స్న, ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ దీపా జ్యోతి వ్యవహరిస్తారని, ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి 47మంది గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లీష్ పాఠ్యాంశాల అధ్యాపకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## క్షేమంగా ఇంటికి చేరిన కేయూ ఉద్యోగి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 27 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో బోధనేతర ఉద్యోగిగా పనిచేస్తున్న కె.రామచంద్రరావు సోమవారం సాయంత్రం క్షేమంగ్రా తన ఇంటికి చేరారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మా నాన్న ఆచూకి కోసం సహాయం చేసిన ప్రతీ ఒక్కరికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నామని, ముఖ్యంగా "వార్త" పత్రికకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని వారు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

*రఘునాథపల్లి, మే 27 ప్రభాతవార్త :*

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అందులో భాగంగా మండలంలో మొత్తం 1821గ్రాడ్యుయేట్ ఓట్లు ఉండగా అందులో 1450ఓట్లు పోలయ్యాయి. మొత్తం పోలింగ్‌శాతం 79.62గా నమోదు అయినట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పురం యుగంధర్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ జరుగుతున్న సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాటుచేశారు.

# ఇంకెప్పుడు పట్టించుకుంటారు..?

## - అంతా దోచుకున్న తర్వాత వచ్చి ఏం చేస్తారు.?

### - అధికారుల అండదండలతో జోరందుకున్న ఇసుక మాఫియా- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం





**పాల్వంచ క్రైం, మే 27 - ప్రభాతవార్త:** "ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది బాబోయ్... మొత్తం తోడేస్తున్నారు... ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు... రాత్రి సమయాల్లో భారీ వాహనాల శబ్దాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం" అంటూ ప్రజలు లబోదిబో మంటున్నా కానీ అధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది... అంతా దోచుకున్న తర్వాత మీరెల్లి ఏం చేస్తారంటూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల తీరును చూస్తుంటే "దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు" అన్న చందంగా ఉందంటూ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అంతా తోడేసుకొని డబ్బులు దండుకున్న తర్వాత మీరు వచ్చి ఏం చేస్తారూ సారూ అంటూ ప్రశ్నిస్తున్నారు.

పాల్వంచ పట్టణం కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా ఉండే మన పాల్వంచ ఇప్పుడు ఇసుక మాఫియాకు అడ్డాగా మారింది. పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ శ్రీనివాసకాలనీ లింగాపురం, తోగ్గూడెం తదితర ప్రదేశాల నుంచి అక్రరమ ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేస్తున్నా పుట్టుకొస్తున్న లారీలు, ట్రాక్టర్లు ఎవరి అండదండలతో వస్తున్నాయని ఈ మాఫియా జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అడుగుతుంటే మాకు వాళ్ల తెలుసు వీళ్ల తెలుసు అంటూ బుకాయింపు చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే అధికారులు లేరా లేక వారి అండదండలతోనే నడుస్తున్నాయా టన్నులకొద్ది ఇసుక రవాణా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా కళ్లు తెరవండి, ఈ అక్రమ ఇసుకను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మాత రమాబాయి, గాయని బెల్లి లలిత వర్ధంతి

**ఖమ్మం కల్చరల్, మే 27, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతిమణి గాయని బెల్లి లలిత వర్ధంతి సోమవారం వీరనారిమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రమాబాయి, బెల్లి లలిత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా, సంఘం గౌరవ సలహాదారులు యాక లక్ష్మి, నాగమణిలు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎదుగుదల వెనుక మాత రమాబాయి పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. అలాగే మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో బెల్లి లలిత పోషించిన పాత్ర ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిందని పేర్కొన్నారు. ప్రతి పురుషుడు విజయం వెనుక స్త్రీ పాత్ర ఉంటుందనే విషయాన్ని మాత రమాబాయి జీవితం నుంచి ఉదాహరణంగా నిలుస్తుందన్నారు. అదే విధంగా ప్రతి రంగంలో స్త్రీలకూ అవకాశం లభిస్తే తమ ప్రతిభను నిరూపించుకుంటారని, తెలంగగాణ ఉద్మమంలో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, గాయని బెల్లి లలిత సైతం నిరూపించారని కొనియాడారు. మాతా రమాబాయి మరణించి నేటికి 89 సంవత్సరాలు కాగా, బెల్లి లలిత హత్య గావించబడిన 25 సంవత్సరాలు గడిచిపోయినా నేటి తరం మహిళలకు వారు స్ఫూర్తి ప్రదాతలుగానే నిలిచిపోయారని తెలిపారు. మహిళల హక్కుల సాధనకు, సాధికారతకు మాతా రమాబాయి, గాయని బెల్లి లలిత చూపిన మార్గం మనకు ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల జ్యోతి, ఉపాధ్యక్షురాలు చందు, కార్యదర్శి జ్యోతి, సహాయ కార్యదర్శి లలితాబాయి, నాయకురాలు త్రివేణి, భవాని, శృతి, ఉష, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్, మే 27, ప్రభాతవార్త:** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని స్థాకిన భక్తరామ దాసు కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం 5గంటలకు స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లుగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షులు అదిరాజు పురుషోత్తమరావు సోమవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. కావున కళా పోషకులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలుగు చలన చిత్ర రంగ అగ్రశేణి కథానాయకుడు, నవరసాలు పండించే విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు నటించిన సినిమాల నుండి సినీ గీతాలు ప్రముఖ గాయని గాయకులతో ఆలపించబడతాయన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శేఖర్‌బాబు, ఉపాధ్యక్షులు ఎ.పున్నయ్య, కార్యదర్శి ఎస్.ప్రకాష్, కేతినేని హరిశ్ చంద్ర, అడ్వకేట్ జెల్లా లక్ష్మీనారాయణ, అరవపల్లి లక్ష్మీనారాయణ, వెంపటి హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు

**ఖమ్మం ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 332లో ఓటు హక్కును జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ దంపతులు వినియోగించుకున్నారు.







## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పట్టణ నలుమూలల సెంట్రల్ లైటింగ్



**ఇల్లందు, అర్బన్, మే, ప్రభాతవార్త27:** పట్టణ ప్రధాన రహదారి మొదలుకోని పట్టణ నడిబోడ్డు నుంచి పట్టణ సివారు ప్రాంతం వరకు నలువైపుల వెలుగులు విరజిమ్మే సెంట్రల్ లైటింగ్‌ఏర్పాటు జరగనుందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం జేకే కాలనీ, ఆర్‌ఎండ్‌ఆర్ కాలనీ తదితరప్రాంతాలకు ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను అయన పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతోఇల్లందు నియోజకవర్గంతో పాటు, మున్సిపాల్టీని సైతం అభివృద్ధి దిశగ పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. అయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గోపయ్య మృతదేహానికి ఘన నివాళులు

**కొణిజర్ల, మే27, ప్రభాతవార్త:** మండల పరిధిలో గల తనికెళ్ల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్తల కామ్రేడ్ జరబల గోపయ్య అనారోగ్య కారణాలతో సోమవారం ఉదయం మృతి చెందారు. సిపిఐ నాయకులు పివి.రావు, కొనపర్తి విష్ణుమూర్తి, యాసా వెంకటేశ్వరరావులు గోపయ్య మృతదేహాన్ని సందర్శించి మృతుని దేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి విప్లవ జోహార్లు ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ గోపయ్య చిన్నతనం నుంచే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారని, అతని మృతి పార్టీకి తీరని లోటని పేర్కొని ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను పరామయర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య అలివేలు, కుమారుడు నర్సింహారావు, కుమార్తె ఝాన్సి ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా కుమారుడు పాల్వంచలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎస్సైగా పనిచేస్తున్నారు. నివాళులు అర్పించిన వారిలో నాయకులు పెదమల్ల రత్తమయ్య, బానోతు రామయ్య, బంధువులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతం



**కొణిజర్ల, మే27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరుగగా, ఇట్టి ఎన్నికలు వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికలు ఆయా జిల్లాలతో పాటు మండలంలో ప్రశాంత వాతావరణంలో ముగిసింది.



మండలంలోని మొత్తం 2490 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకొని ఉండగా, వారిలో 1610 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మొత్తం పోలింగ్ 66.9% నమోదైందని ఎన్నికల అధికారి తెలిపారు. ఏసిపి రెహమాన్, సిఐ సాగర్, పోలింగ్ స్టేషన్‌కు సందర్శించి బందోబస్త్‌ను పరిశీలించగా, స్థానిక ఎస్సై శంకర్‌రావు పటిష్ట బందోబస్త్ చర్యలు చేపట్టగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి.

# 76 అడుగుల మేరీమాత విగ్రహం

## 30న మేరీమాత స్వరూపం ప్రతిష్ఠ మహోత్సవం

### ఆసియా ఖండంలోనే అతిపెద్ద దేవమాత విగ్రహ ప్రతిష్ఠ
### హాజరుకానున్న ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్
### పలు జిల్లాల బిషప్‌లు, మత గురువులు, మఠ కన్యలు



ఖమ్మం కల్చరల్, మే 27, ప్రభాతవార్త: ఈనెల 30వ తేదిన గురువారం ఆసియా ఖండంలోనే అతిపెద్ద 76అడుగుల అద్భుతాల దేవమాత మేరీమాత స్వరూపం ప్రతిష్టాపన మహోత్సవం పాలేరులో నిర్వహిస్తున్నట్లు పాలేరు మేరీ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని తెలియజేశారు. తన 25వసంతాల గురత్వ సిల్వర్ జూబ్లి ఉత్సవం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ వేడుకలకు ఖమ్మం పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్, నల్గొండ బిషప్ కరణం ధమన్, వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల, ఖమ్మం విశ్రాంత బిషప్ మైషన్‌పాల్, వరంగల్ ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ బిజీ జోసప్ వందమంది మత గురువులు, మఠకన్యలు, పదివేల మందికి పైగా భక్తులు హాజరవుతున్నారని ఫాదర్ కొమ్ము ఆంథోని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వివిధ కళా బృందాల ప్రదర్శనతో భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిష్టాపన ఉత్సవాలను పతాకావిష్కరణతో ఆదివారం ప్రారంభించామని ఈ ఉత్సవానికి రఘునాథపాలెం విచారణ గురువులు ఫాదర్ కొమరవల్లి జోసెఫ్, ఫాదర్ లుకాస్, ఉత్సవాల కమిటీ బాధ్యులు కొమ్ము ప్రసాద్ హాజరయ్యారు. ఉత్సవాల నేపథ్యంలో సోమవారం మేరిమాత దివ్య పటాలతో పాలేరు పురవీధుల్లో ప్రదక్షణ జరుగుతుంది. ఈ పుణ్యక్షేత్రంలో మేరీ మాత విగ్రహ నిర్మాణం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏడు అద్భుతాలు జరిగాయని ఈ పుణ్యక్షేత్రం రాష్ట్రంలో, దేశంలో గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా ఖ్యాతి పొందుతుందని దేవమాత మేరీమాత పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఓటింగ్

### మొత్తం ఓటర్లు 2259 మంది
### 1526 మంది ఓటు ఎత్తారు

### రఘునాథపాలెంలో 67.55శాతం

రఘునాథపాలెం,మే 27, ప్రభాతవార్త: శాసనమండలి పట్టభద్రుల స్థానానికి సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా మొత్తం 2259మంది పట్టభద్రుల ఓటర్లు కలరు వారిలో 1526 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ బూత్‌ల్లో పట్టభద్రులు ఓటు హక్కులో పాల్గొన్నారు. మండలంలోని 37 గ్రామ పంచాయితీల్లో స్త్రీ,పురుష ఓటర్లు రఘునాథపాలెం జిల్లా పరిషత్ ఉన్నత





పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి పెద్ద ఎత్తున ఓటు హక్కులో పాల్గొన్నారు. మండలంలోని 37 గ్రామ పంచాయితీలో స్త్రీ,పురుష ఓటర్లు రఘునాథపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి పెద్ద ఎత్తున ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మండుటెండను దృష్టిలో పెట్టుకొని టెంట్లను ఏర్పాటు చేశారు. పట్టభద్రులు సూదూర ప్రాంతాల నుంచి పోలింగ్ కేంద్రానికి వేకువజామున తరలివచ్చి ఓటును వినియోగించుకుని తిరుగు ముఖం పట్టారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి ప్రారంభించిన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. పోలింగ్ కేంద్రాల్లో ముఖ్యంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారులు, రూట్ అధికారులు, స్పెషల్ అధికారులు పర్యవేక్షించారు. బ్యాలెట్ బాక్స్ ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు పోలింగ్ ముగిసిన అనంతరం ఏజెంట్ల సమక్షంలో బాక్సులకు సీల్డ్ వేశారు. ఇలా ఉండగా బ్యాలెట్ బాక్సులను ఆర్టీసి బస్సుల్లో పోలీస్ పహారా మధ్య పోలింగ్ కేంద్రాలకు రాత్రి చేరవేశారు. పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ కూటమి, బారస, బాజపా అభ్యర్దుల తరపున షామియాలను ఏర్పాటు చేసి పట్టభద్రులకు ఓటు హక్కు వినియోగించుకునే విధి విధానాలు బ్యాలెట్ పేపర్ మీద వరుస క్రమంలో ఒకటి అంకె నమోదుకు పోలింగ్ అధికారులు ఇచ్చినటువంటి పెన్ను ద్వారా గుర్తుపెట్టె విధంగా అవగాహన కల్పించారు. మండుటెండలో సైతం సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన పట్టభద్రులైనా యువతీ, యువకులు ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం వారివారి ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసు బలగాలను మొహరింపచేశారు. రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి పర్యవేక్షణలో ఎస్సై పోగుల సురేష్ బందోబస్తును పర్యవేక్షించారు. తహశీల్దార్ లూథర్ ప్రాన్సిస్ పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు బ్యాలెట్ బాక్సులు సీల్డ్ వేసి ఖమ్మం తరలించే వరకు స్వయంగా దగ్గరుండి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఉద్యోగాల పేర ఏజెన్సీలతో మోసపోయిన బాధితుడు

### -15రోజులుగా చిత్ర హింసలు-

బయ్యారం,మే27,ప్రభాతవార్త ఉద్యోగాల పేరిట ప్రైవేట్ ఏజెన్సిని నమ్మి అనేక ఇబ్బందులు పడుతున్నాడు. ఆ బాధితుడు దీనగాథ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిధిలో మున్షిప్ విజయ-రాజుల దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ప్రశాంత్, చిన్న కుమారుడు ప్రకాష్ వీరు చిన్నతనంలోనే తల్లి దండ్రులను కోల్పోవడంతో బతుకుబారంతో జీవనం గడుపుతున్నారు. ప్రకాష్ కష్టపడి బీటెక్ చదివి హైద్రాబాద్‌లోని ఒ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ ప్రైవేట్ ఏజెన్సి మాటలు నమ్మి ఆస్ట్రేలియాలో జాబ్ ఇప్పిస్తానని నమ్మబలకడంతో గత మూడు నెలల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు బాధితుడు అన్న ప్రశాంత్‌కు ఫోన్‌లో తెలిపాడు. బాదితున్ని ప్రైవేట్ ఏజెన్సివారు ఆస్ట్రేలియా తీసుకెళ్లకుండా మూడు నెలలుగా వివిధ దేశాలను తిప్పి 15రోజుల నుండి కంబోడియాలో పోలీసుల చెరలో చిత్రహింసలు పడుతున్నట్లు భోజనం, నీరు కూడా అందించడం లేదని వారు మమ్మల్ని చంపేస్తారని ఓ వాట్సప్ వీడియో కాల్ ద్వారా బాధితుడు తన అన్నకు వీడియో ద్వారా సమాచారం అందించాడు. తన లాగానే మరో పది మంది చిత్రహింసలు పడుతున్నారని తెలిపాడన్నారు. ఎలాగైన తనను కాపాడాలని తన అన్న ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.






అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## దమ్మపేట లో 71 శాతం పోలింగ్ నమోదు

దమ్మపేట,ఏజెన్సీ,మే,27,ప్రభాతవార్త ; దమ్మపేట మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రశాంతంగాముగిసింది. పోలింగ్ స్టేషన్ 264లో 1021 ఓట్లకు 734 ఓట్లు,265 పోలింగ్ స్టేషన్‌లో 631 ఓట్లకు 447 ఓట్లు పోలయ్యాయి.టోటల్‌గా 71 శాతం పోలింగ్ నమోదయింది.మొత్తం 1,755 ఓట్లకుగాను 1,181 మంది పట్టభద్రులు ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఓటు వేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే 27 ప్రభాతవార్త: ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి గాను సోమవారం దమ్మపేట మండలంలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగింది. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు పోలింగ్ కేంద్రాలు 264, 265 ద్వారా పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్ర క్రియ సాయంత్రం 4గంటల వరకూ జరిగింది. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్థానిక బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.



## ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ కమీషనర్



కార్పొరేషన్, మే 27, ప్రభాతవార్త: వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం స్థానిక బిసి బాయ్స్ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 343లో ఓటు హక్కును మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి వినియోగించుకున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపిపి

గూడూరు,మే27,ప్రభాతవార్త మండలం లోని గూడూరు, రాములతండా గ్రామాలలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి రమేష్‌నాయక్ సోమవారం పరామర్శించారు. ముస్లింవాడలో ఇటీవల మృతిచెందిన ఎం.డి షబ్బీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు ఆర్థికసాయం చేశారు. అదేవాడలో మృతిచెందిన శైబున్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చి వారికి రూ.2వేల ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా మండలంలోని రాములు తండాలో ఇటీవల మృతి చెందిన అజారుద్దిన్ కుటుంబ సభ్యులను రమేష్‌నాయక్ పరామర్శించారు.

## విద్యుత్‌ఘాతంతో సూడిగేదె మృతి

మరిపెడ,మే27,ప్రభాతవార్త ప్రమాదవశాత్తు విద్యుత్ తీగెలు తగులడంతో సూడిగేదె అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని గాలివారిగూడెంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బాదితుడు చెలమల్ల నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఉదయమే మేతకు వెళ్లగా వ్యవసాయ బావి వద్ద పక్కనే ఉన్న 63కెవి విద్యుత్ తీగెలు ప్రమాధవశాత్తు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. గేదె విలువ సుమారు 50వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# నిబంధనలు ప్రకారమే పాఠశాల అనుమతులు

### ఈ విద్యా సంవత్సరం నుంచి
### నూతన పాఠశాల ప్రారంభం





*కారేపల్లి, మే 27, ప్రభాతవార్త :*
ప్రభుత్వ నిబంధనల ప్రకారం నూతన పాఠశాలలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి జయరాజు పేర్కొన్నారు. సింగరేణి గ్రామంలోని జడల వెంకటేశ్వర్లు కాంప్లెక్స్ లో నూతనంగా ప్రారంభించనున్న కెవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను అనుమతులు మంజూరులో భాగంగా సోమవారం సందర్శించారు. పాఠశాలలోని గదులను, ఆఫీసులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.... నూతన పాఠశాల ఏర్పాటు చేయడానికి అవసరమైన నిబంధనలు కేవీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం పాటించిందని, దీనికి సంబంధించి ఇప్పటికే పత్రాలను అందజేశారని, వీటిని జిల్లా స్థాయి అధికారుల ఆమోదంతో త్వరలోనే గుర్తింపు జారీ చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు లభించిన నిబంధనలో పాటించడంలో లోపం జరిగితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ..... ఈ విద్యా సంవత్సరం నుంచి సింగరేణి మండల ప్రజలకు పాఠశాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. నర్సరీ నుంచి ఐదో తరగతి వరకు విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అడ్మిషన్లు తీసుకుంటామన్నారు. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. సింగరేణి మండలంలో పాటు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉప ఎన్నికల భాజపా అభ్యర్థి విజయం తథ్యం



*కారేపల్లి, మే 27, ప్రభాతవార్త :*
వరంగల్, నల్గొండ, ఖమ్మం శాసనమండలి ఉప ఎన్నికలలో గెలిచేది... భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను సోమవారం పేర్కొన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో సింగరేణి గ్రామంలో పోలింగ్ కేంద్రం సమీపంలో తమ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... స్వార్థం కోసం పార్టీలు మారే వ్యక్తులను ప్రజలు గమనిస్తూ ఉన్నారని, వారికి ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పట్టభద్రులు సరైన సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, గిరిజన మోర్చా బాధ్యులు జిత్త నాయక్, సీనియర్ నాయకుడు తురక నారాయణ, మండల నాయకులు సుజాత, రామ్మూర్తి, జ్యోతి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్‌రెడ్డి గెలుపు పై బీఆర్ఎస్ నాయకుల ధీమా...



*కారేపల్లి, మే 27, ప్రభాతవార్త :*
వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసన మండలి ఉప ఎన్నికలలో గత ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పునరావృత్తం అవుతాయని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సింగరేణి మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులు తమ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... 3నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ప్రజలకు అర్థమైందని, ఈ ఉప ఎన్నిక ఫలితాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సైతం అర్థమవుతుందని పేర్కొన్నారు. విద్యావంతుడైన ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుతో పట్టభద్రుల గొంతుక శాసన మండలిలో ప్రభుత్వానికి బలంగా వినిపించడానికి బీఆర్ఎస్ సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, సింగరేణి జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, మండల నాయకులు ఇస్లావత్ బన్సీ లాల్, బానోత్ కుమార్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జూపల్లి రాము, బత్తుల శ్రీనివాసరావు, అడబా పుల్లారావు, వికాస్, బానోతు రాందాస్, రవి, బుడిగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సత్వరమే పూర్తి చేయాలి



*వైరా, మే27,(ప్రభాతవార్త:*
ప్రభుత్వ ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సత్వరమే పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం బృందం వైరా వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం సందర్శించి ధాన్యం కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ తక్కువ విస్తీర్ణంలో సాగు చేసి స్వల్ప దిగుబడులు వచ్చిన ధాన్యాన్ని రోజుల తరబడి కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నాయని, దీని వలన రైతులు ఒత్తిడి పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన నున్నా



*వైరా, మే27,(ప్రభాతవార్త:*
వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు పరిశీలించారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం వైరా నియోజకవర్గంలో కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాటానడుతూ సిపిఎం, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, నాయకులు గుడిమెట్ల మోహన్‌రావు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి నాగేశ్వరరావు(నాగి), ఫణిత సైదులు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సింగరేణి మండలంలో 63.7శాతం ఓటింగ్ నమోదు





*కారేపల్లి, మే 27, ప్రభాతవార్త :*
వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం కారేపల్లిలో ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ ముగిసే వరకే మండలంలో 63.7శాతం మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 2794 ఎమ్మెల్సీ ఓట్లలో 1780ఓట్లు పోలయ్యాయి. కారేపల్లిలో ఏర్పాటు చేసిన 3పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పట్టభద్రులంతా కేంద్రాల వద్ద బారులు తీరారు. ఉదయం 12గంటల వరకు 43.19శాతం పోలింగ్ నమోదైంది. మండల తహశీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో జి సురేందర్, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారామ్‌ల పర్యవేక్షణలో ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగింది. కాగా... 12జిల్లాల్లోని 34అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. 52మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో)గా నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన వ్యవహరిస్తున్నారు. జూన్ 5న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 2021మార్చిలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జనగామ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే



*కారేపల్లి, మే 27, ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ బాబు ఇటీవల మృతి చెందడంతో సోమవారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోర రాజశేఖర్, ఇమ్మడి తిరుపతిరావు, బానోతు రామ్మూర్తి నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా కాంగ్రెస్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేంద్రమనీ, ఆర్ సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, యువజన కాంగ్రెస్ నాయకులు ధారవత్ వినోద్ నాయక్, మేదరి వీరప్రతాప్ టోనీ, ఎండి అనిఫ్, మజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న మనోహర్‌రెడ్డి

*డిండి, మే 27,ప్రభాతవార్త*
బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డి వరంగల్,ఖమ్మం,నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా డిండి తన ఓటుహక్కును కుటుంబ సమేతంగా డిండి మండలకేంద్రంలో ఓటుహక్కును వినయోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఓటింగ్ సరళి పార్టీ శ్రేణుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తుపల్లిలో ప్రశాంతం

### *17334 ఓటర్లకు, 11762 మంది ఓట్లు పోలాయి- 68 శాతం పోలింగ్ నమోదు*

***80 మంది పోలీసులతో బూత్‌ల వద్ద బందోబస్తు -సత్తుపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి***

*సత్తుపల్లి, మే 27, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఖమ్మం,నల్గొండ,వరంగల్ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా 23పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులైన ఓటర్లు 17334 మందికిగాను 11762 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 68శాతం పోలింగ్ నమోదైంది. బ్యాలెట్ విధానంతో జరిగిన ఈ పోలింగ్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగింది. ప్రారంభం నుంచి పట్టభద్రులైన ఓటర్లు అంతగా ఆసక్తి చూపలేదు. ఉదయం 8గంటల నుంచి 10గంటల మధ్య 8.56శాతం ఓటింగ్



నమోదు కాగా, 10గంటల 12గంటల వరకు 30శాతం నమోదు అయ్యింది. 12గంటల 2గంటల వరకు 53శాతం నమోదు కాగా, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు 68శాతం నమోదు చొప్పున పోలింగ్ శాతం దశలవారిగా పెరుగుతూ పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కల్లూరులో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని



సత్తుపల్లి,వేంసూరు,పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాల్లో ఏర్పాటు చేసినటువంటి పోలింగ్ బూత్‌ల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఏసిపి రఘు ఆద్వర్యంలో సత్తుపల్లి టౌన్ రూరల్ సిఐలు కిరణ్, వెంకటేషంతో పాటు 80మంది పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులైన



ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్‌గౌడ్ పర్యవేక్షణలో సెక్టార్ అధికారులు, తహాశీల్దారులైనా యోగేశ్వరరావు, సాంబశివుడు, రవిలు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

**- సత్తుపల్లిలో ఓటేసిన ఎమ్మెల్యే రాగమయి**

- ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



**- మండలాల వారీగా నమోదైన ఓట్లు -**

ఖమ్మం,నల్గొండ, వరంగల్ ఉప ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంలో 6 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సత్తుపల్లిలోని పది పోలింగ్ బూత్‌లలో మొత్తం 4605 ఓటర్లుగాను 3232 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 70శాతం పోలింగ్ నమోదైంది. కల్లూరులో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ బూత్‌లలో 3709 మంది ఓటర్లకుగాను 2491 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. కల్లూరులో 67శాతం పోలింగ్ నమోదైంది. పెనుబల్లిలో రెండు పోలింగ్ కేంద్రాల్లో 2451 మంది ఓట్లర్లకుగాను 1575 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 64.3శాతం నమోదైంది. వేంసూరులో రెండు పోలింగ్ కేంద్రాల్లో 2286 ఓటర్లకు గాను 1525 మంది ఓట్లు వినియోగించుకోగా 67శాతం నమోదైంది. తల్లాడలో రెండు పోలింగ్ కేంద్రాల్లో 2686 మంది ఓటర్లకు గాను 1847 మంది ఓట్లు వేశారు. 69శాతం నమోదైంది. ఏన్కూరులో రెండు పోలింగ్ కేంద్రాల్లో 1597 ఓటర్లకు గాను 1090మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా 68.25శాతం నమోదైంది.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు- 68.76 శాతం నమోదు

*తల్లాడ, మే 27, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో ఎమ్మెల్సి ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. నెల రోజుల నుండి ప్రధాన రాజకీయ పార్టీలు ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారం పతాక స్థాయిలో చేపట్టగా సోమవారం 68.76 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం ఓటర్లు ప్రధాన పార్టీల నుంచి ఓటుకు ఏమైనా గిట్టుబాటు అవుతుందనే ఉద్దేశంతో మధ్యాహ్నం వరకు వేచి చూసి పోలింగ్ స్టేషన్లకు వెళ్ళి ఓట్లేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వారు వారికి అనుకూలంగా ఉన్న వారికి ఒక్కొక్కరికి రూ. 500ల చొప్పున పంపిణీ చేసినట్లు ప్రచారం సాగింది. మండలంలో 2686 మంది ఎమ్మెల్సి ఓటర్లుండగా 1847 మంది తమ ఓటును హక్కును వినియోగించుకున్నారు. ఎంపిడిఓ యం. చంద్రమౌళి, తహాశీల్దార్ వి. రవికుమార్,



ఎస్సై కొండలరావు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం కోసం చేసిన కృషి ఫలించింది. పోలింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తెల్లవారుజామునే వచ్చి తనిఖీ చేసినట్లు తెలిసింది. వైరా ఏసిపి ఎంఏ రెహ్మాన్, వైరా సిఐ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఎం. భాస్కర్,



పంచాయితీ కార్యదర్శి మహేష్, పిఓ ఆషా తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ ప్రక్రియను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌లు పర్యవేక్షించారు.

# కాంపల్లి పార్ధీవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు మట్టా, కూనంనేని

*తల్లాడ, మే 27, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు మృతిచెందిన మాజీ ఎంపిపి కాంపల్లి రాము పార్ధీవదేహానికి సత్తుపల్లి, కొత్తగూడెం ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కూనంనేని సాంబశివరావులు నివాళులర్పించారు. ముందుగా అభిమానులు నారాయణపురం నుండి తల్లాడ పురవీధుల్లో కాంపల్లి పార్ధీవదేహాన్ని ఊరేగింపు నిర్వహించి ఇంటికి తరలించారు. ఎంపిపిగా ప్రజల అభిమానం పొందారని, చిన్న వయసులోనే ఎంపిపిగా చేసి, విద్యుత్‌షాక్‌కు గురై



మృతిచెందడం బాధాకరం అని వాపోయారు. నెల రోజుల క్రితమే రాము తన అనుచరులతో దయానంద్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



కాపా సుధాకర్, దుందేటి వీరారెడ్డి, రాయల రాము, మర్సకట్ల బాబూరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మూకర ప్రసాద్, పైడిపల్లి రవి, కటికి కిరణ్, పొట్టేటి జనార్ధనరెడ్డి, గణేశుల రవి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## వ్యవసాయ కార్మికులకు ఆర్థిక సహాయం వెంటనే అందించాలి



*పెనుబల్లి, మే 27, ప్రభాతవార్త*

వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఆర్థిక సహాయం వెంటనే అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చలమాల సూర్యనారాయణ భవనం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి సమావేశం తడికమళ్ళ చిరంజీవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమల్లో భాగంగా వ్యవసాయ కార్మికులు రూ. 12 వేలు ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. అధికారం చేపట్టి ఆరు నెలలు గడుస్తున్నా మహిళలకు నెలకు రూ. 2500, కళ్యాణలక్ష్మి పథకం క్రింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని నేటికి అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వం చేయకూడదని, ఇప్పటికైనా పింఛన్ల సైట్‌ని ఓపెన్ చేయాలని, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్లిముంత సీతారాములు, కొలికపోగు రామకృష్ణ, తడికళమళ్ళ ప్రసాద్, కిలారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్సి ఓట్ల పోలింగ్ శాతం 64.37



*పెనుబల్లి, మే 27, ప్రభాతవార్త*

సోమవారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో పెనుబల్లి మండలంలో 64.37 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం ఓటర్లు 2453 మంది ఉండగా, అధికారులు వెల్లడించిన లెక్కల ప్రకారం 1,579 ఓట్లు పోలయ్యాయి. పెనుబల్లి మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ శిబిరాన్ని సండ్ర వెంకట వీరయ్య సందర్శించి, పలు సూచనలు చేశారు.

## కల్లూరులో ఎమ్మెల్సి పోలింగ్ 67.34 శాతం నమోదు



*కల్లూరు, మే 27, ప్రభాతవార్త*

కల్లూరులో జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా సాగింది. మొత్తం 67.34 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్డిఓ రాజేంద్ర, సెక్టార్ అధికారులు పులి సాంబశివుడు, చంద్రశేఖర్‌లు తెలిపారు. ఓటింగ్ సరళిని వారు ఈ సందర్భంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను ఎస్సై పరిశీలించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో మండలంలో 71 శాతం పోలింగ్

**-ఓటు వేసిన 2,158 మంది పట్టభద్రులు**

*నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్త:*
నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానంకు సోమవారం నేలకొండపల్లి నందు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా



ముగిసాయి. మండలంలో దాదాపు 71శాతం పోలింగ్ నమోదైంది. నేలకొండపల్లి మండలంలో మొత్తం 3,081 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 1,114 మంది, పురుషులు 1,977 మంది ఓటర్లుగా ఉన్నారు.



ఉన్నత పాఠశాల నందు 4 పోలింగ్ బూత్‌లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసారు. పోలింగ్ బూత్ నెంబర్ 366లో 930 మంది ఓటర్లు ఉండగా 680 మంది ఓటర్లు ఓటు వేసారు. పోలింగ్ బూత్ నెంబర్ 367లో 719 మంది ఓటర్లు ఉండగా 495 మంది ఓటర్లు ఓటు వేసారు. పోలింగ్ బూత్ నెంబర్ 368లో 727మంది ఓటర్లు ఉండగా 493 మంది ఓటర్లు ఓటు వేసారు. పోలింగ్ బూత్ నెంబర్ 369లో 705 మంది ఓటర్లు ఉండగా 490 మంది ఓటర్లు ఓటు వేసారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 11-30 గంటల వరకు పోలింగ్

ఏర్పాట్లు చేసారు. దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అధికారులు వీల్‌చైర్‌లను, సిబ్బందిని ఏర్పాటు చేసారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎండవేడిమి తగలకుండా



షామియానాలు ఏర్పాటు చేసారు. ఎన్నికల అధికారులు నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్, మండల గిర్దావరి ఆలస్యం







ఈ ఎన్నికలలో మహిళలు, పురుషులతో కల్పి మొత్తం 2,158 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల పోలింగ్ కోసం నేలకొండపల్లి లోని ప్రభుత్వ

బాగా జరిగింది. ఆతర్వాత కొంత పలుచబడింది. తిరిగి మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు పోలింగ్ జరిగింది. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల అధికారులు అన్ని

మధుసూదనరావు ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

# కామేపల్లిలో 69.24శాతం పోలింగ్

*కామేపల్లి, మే 27 ప్రభాతవార్త:*
ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ కామేపల్లిలో 69.24శాతం నమోదు అయింది.స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 2 పోలింగ్ బూతులలో ఓటర్లు అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తం 1434మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.293పోలింగ్ బూత్‌లో 491మంది పురుషులు, 277 మంది స్త్రీలు మొత్తం 768 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా 294పోలింగ్ బూత్‌లో 511మంది పురుషులు, 155మంది స్త్రీలు మొత్తం 666మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తహశీల్దార్



కట్టుదిట్టంగా వ్యవహరించారు.ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం 8గంటల నుండి పోలింగ్ బూతుల వద్ద బారులు తీరారు.వేసవికాలం దృష్ట్యా ఓటర్లకు ఎండ నుండి రక్షణ కొరకు ప్రత్యేక టెంట్లు, త్రాగునీరు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు.పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్ పర్యవేక్షించారు.పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు



బానోత్ హరిప్రియ నాయక్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కామేపల్లిలో పర్యటించి పార్టీ శ్రేణులను, అభిమానులను, పట్టభద్రులను ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్‌రెడ్డి, కొనకంచి శంకర్‌రావు, అజ్మీర రాజునాయక్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, జల్లి రాములు, శెట్టి శ్రీనివాసరావు, ముత్యం రామకృష్ణ, అంగడాల నరేష్, బన్నీ, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, అజ్మీర కుమార్, మంచాల వెంకన్న, ఆదూరి ప్రసాద్, బత్తుల వెంకటస్వామి, గుది సూర్యం తదితరులు పాల్గొన్నారు.పంచాయితీ కార్యదర్శులు బి.రవికుమార్, రాజ్‌కుమార్,హట్కర్ పార్వతి,భార్గవి తదితరులు కూడా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.మొత్తం మీద పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతోటు అధికారులు,ఉద్యోగులు,అటు పోలీసులు,ఓటర్లు, రాజకీయ పక్షాల నాయకులు ఊపిరిపీల్చుకున్నారు.



సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ సక్రు నాయక్, స్థానిక పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ సోమవారం తెలిపారు.పోలింగ్ ప్రక్రియ సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో భారీ పోలీసు బందోబస్తు నడుమ ప్రశాంతంగా సాగింది.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం



ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు.జడ్పీటీసీ బానోత్ వెంకట్ర ప్రవీణ్‌కుమార్ నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో పట్టభద్రులు ఆసక్తిని కనపరిచారు.అయితే మరి కొంత మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు హాజరు కాలేదు.కాగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్త:*
సబ్సిడీ ధర పై సరఫరా చేస్తున్న పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగులు, జనుములను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెన్నారం పిఏసిఎస్ అధ్యక్షుడు వందనవు నాగేశ్వరరావు వెల్లడించారు. సోమవారం చెన్నారం వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం నందు రైతులకు సబ్సిడీ పై జీలుగులు, జనుములు విత్తనాలను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చెన్నారం పిఏసిఎస్ సిఇవో ఎస్‌వి సత్యనారాయణమూర్తి, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి నరేష్, డైరక్టర్‌లు రచ్చా నర్సింహరావు, చింతనిప్పు సైదులు, పుసులూరి నర్సింహరావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి



*నేలకొండపల్లి, మే 27 ప్రభాతవార్త:*
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, రోజు కూలీ రూ.300లు చెల్లించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం గువ్వలగూడెం గ్రామం నందు ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశాలకు ఆయన వెళ్ళి ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తున్నారా, రోజు వారీ కూలీ ఎంత వస్తుంది, సకాలంలో ఉపాధి బిల్లులు చెల్లిస్తున్నారా అని ఆయన కూలీలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు పని చేస్తున్న ప్రదేశాలలో మంచినీరు, టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మారుతి కొండలరావు, మారుతి సూర్యనారాయణ, అంగడాల వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో 69.8 శాతం పోలింగ్ నమోదు

*జూలూరుపాడు, మే 27 - ప్రభాతవార్త:*
ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జూలూరుపాడు మండలంలో 69.8 శాతం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు బూత్‌లు ఏర్పాటు చేశారు. మండల మొత్తం 1410 మంది ఓటర్లకు గాను 982 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి పట్టభద్రులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకునేందుకు బారులు తీరి నిలిచారు. పోలింగ్ బూత్‌లను ట్రైనింగ్ ఐపీఎస్ విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శించారు. ఆయన వెంట ఎస్సై జీవన్‌రాజ్ ఉన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ నమోదు వివరాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూధన్‌రావులు ఉన్నారు.

# ప్రశాంతంగా పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్

**- జిల్లాలో 70.01 శాతం పోలింగ్**

**- ఓట్లు వేసిన పట్టభద్రులు**

**- పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీలు**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 27 - ప్రభాతవార్త:**

వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. నాలుగు గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారితో అధికారులు ఓట్లు వేయించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 16,206 మంది పురుషులు, 11,871 మంది మహిళా పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 28,077 మంది (70.01శాతం) ఓట్లు వేశారు. వేసవి ఎండల దృష్ట్యా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. అక్కడ ఉన్న ఓటర్లతో మాట్లాడారు. పోలింగ్ సరళిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు కొత్తగూడెంలోని రామచంద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి 70.01 శాతం పోలింగ్ ప్రక్రియ నమోదైనట్లు కలెక్టర్ అధికారికంగా ధృవీకరించారు.

**- ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యేలు**

పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బాబూ క్యాంప్ ఉన్నత పాఠశాలలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా దమ్మపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఓటు హక్కును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో కాంగ్రెస్ నేత కోనేరు సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలతో పాటు పలువురు నాయకులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

# స్టార్ హోటళ్ల బాగోతం బట్టబయలు

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఫుడ్‌సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు**

**పలు హోటల్‌కు జరిమానాలు... నోటీసులు జారీ**

**వార్త కథనానికి స్పందన**







వార్త ఎఫెక్ట్




**ఖమ్మం, ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆహార తనిఖీ ప్రత్యేక అధికారుల బృందం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అధికారుల ఆకస్మిక తనిఖీలతో బట్టబయలైన స్టార్ హోటళ్ల బాగోతం బయటపడింది. ఖమ్మం జిల్లాలోని ప్రముఖ స్టార్ హోటల్స్ రెస్ట్‌ఇన్, హవేలి, శ్రీశ్రీ, హైస్పిరిట్ హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ కమీషనర్ జ్యోతిర్మయి, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఫుడ్ సెఫ్టీ ఆఫీసర్స్ స్వాతి నీలిమ నేతృత్వంలో అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించి హోటళ్ల బాగోతాన్ని బట్టబయలు చేశారు. జాతీయ తెలుగు దినపత్రిక “వార్త” లో ఈనెల 23న “ నిఘా నిల్ నిల్వ బిర్యాని ఫుల్ ” అనే కథనాన్ని ప్రముఖంగా ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. దీనికి స్పందించిన ఫుడ్ సెఫ్టీ అధికారులు గత రెండు రోజులుగా ప్రముఖ హోటల్‌లపై విస్తృత తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని హోటళ్లకు జరిమానాలు విధించి మరికొన్ని హోటల్‌లకు నోటిసులు జారీ చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని గౌతమి స్పైసీ, శ్రీ భద్రా టౌన్ హౌస్ హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారుల తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆహార తయారీలో సింథటిక్ ఫుడ్ కలర్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఖమ్మంలోని రెస్ట్ ఇన్ హోటల్‌లో కలర్ కోటెడ్ తందూరీ చికెన్, నిల్వ ఉంచిన చికెన్, లేబుల్ బ్రాంచ్ నెంబర్ లేని కొబ్బరి పోడి, నూడిల్స్, పసుపుపొడిని, ఆహార ముడిసరకును గుర్తించారు. అదే విధంగా ఖమ్మంలోని హవేలి రెస్టారెంట్‌లో సింథటిక్ ఫుడ్ కలర్స్, కాలం చెల్లిన బియ్యం రవ్వ, పాపడ్, ఆహర ముడి పదార్థాలు డ్రైఫుట్స్ ఉన్నట్లు అధికారులు పరిశీలించి వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించారు. భద్రాచలంలోని శ్రీభద్ర గ్రౌండ్ టౌన్ హౌస్, గౌతమీ స్పైసీ రెస్టారెంట్లో నిల్వ ఉంచిన ఆహారం ఫంగస్ సోకిన ఐస్ క్రీంలను అధికారులు గుర్తించారు. స్టార్ హోటళ్లలో వంట గదుల పరిశుభ్రతపై అదికారులు విస్మయం వ్యక్తం చేశారు. తుప్పు పట్టిన ఫుడ్ మిషనరీ యంత్రాలు అపరిశుభ్రమైన గదుల్లోనే బోజనం తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించి హోటళ్ల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆహార పదార్థాల నమూనాలను సీజ్ చేసి ల్యాబ్‌కు తరలించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ భద్రా గ్రాండ్ టౌన్ రెస్టారెంట్‌కు పదివేల జరిమానా, గౌతమి స్పైస్ రెస్టారెంట్‌కు ఇరువై ఐదువేల జరిమానా విధించారు. అదే విధంగా ఖమ్మంలోని ఓ అధికారి తన కనుసన్నల్లో కొన్ని హోటళ్ల నిర్వహణతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారిని రక్షించే పనిలో ఉన్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గల్లి గల్లికి బిర్యాని సెంటర్లను ఏర్పాటు చేసుకున్న సాంబశివరావు అనే వ్యక్తికి చెందిన హోటల్‌పై కనీసం చుట్టపు చూపుకైనా అటు వైపు వెళ్లకపోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రంగంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 10విందు రెస్టారెంట్లను ఏర్పాటు చేసుకొని తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఖమ్మం సిటీ వ్యాప్తంగా విస్తరించటం విశేషం. నిబంధనలు పాటించని ఇటువంటి రెస్టారెంట్లపై తనిఖీలు చేయకపోవడం అధికారి వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి ఇటువంటి వ్యక్తుల పట్ల వ్యవస్థల పట్ల కఠినంగా వ్యవహరించాలని బాధితులు వేడుకుంటున్నారు.



## పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, మే27 - ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ సరళిని కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. టేకుల పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు(251, 252) లను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో కల్పించిన సదుపాయాలను పరిశీలించి, అక్కడి ఓటర్లతో మాట్లాడారు. ప్రత్యక్షంగా పోలింగ్ సరళిని గమనించిన కలెక్టర్ పోలింగ్ నమోదుపై వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది భోజన, వసతి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పొరపాట్లకు ఆస్కారం లేకుండా పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, పటిష్ట భద్రతతో బ్యాలెట్ పెట్టెల రవాణా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్**

**ఖమ్మం, మే 27, ప్రభాతవార్త:**



లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని భారత ఎన్నికల కమీషనర్ రాజీవ్‌కుమార్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల కమీషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమీషనర్లు గ్యానేష్‌కుమార్, డా.సుక్‌భీర్‌సింగ్ నందులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా ఖమ్మం నూతన కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల కమీషన్ ముఖ్య ఎన్నికల కమీషనర్ మాట్లాడుతూ జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఆసెంబ్లీ సెగ్మెంట్‌కు ప్రత్యేక కౌంటింగన హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు ఇవిఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వివి ప్యాట్ లెక్కింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జెడ్పి సిఈవో వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఆర్‌అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.